



# విజయభాను






విశాఖపట్నం, శనివారం 08-02-2020 VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 131 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### ఉన్నత ప్రమాణాలు, నాణ్యతతో కూడిన

# విద్యనందించాలి



- పిల్లలకు ఇష్టంగా కొత్త మెనూ
- పాఠశాల అభివృద్ధిలో విద్యార్థుల తల్లిదండ్రులే భాగస్వాములు
- ప్రైవేటు స్కూళ్లు, కాలేజీల్లో పరిస్థితులపై చర్చ
- నాడు- నేడు కార్యక్రమంపై సీఎం జగన్ సమీక్ష

తాడేపల్లి: ఉన్నత ప్రమాణాలు, నాణ్యతతో కూడిన విద్య అందించాలని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములవుతున్న తల్లిదండ్రుల పేర్లను స్కూళ్ల నోటీసు బోర్డులపై డిస్‌ప్లే చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులకు సూచించారు. తద్వారా పాఠశాలల నిర్వహణలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంచవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాడు- నేడు కార్యక్రమంపై సీఎం వైఎస్ జగన్ శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, పాఠశాల, కాలేజీల రెగ్యులేటరీ మానిటరింగ్ కమిషన్ల ఛైర్మన్లు జస్టిస్ కాంతారావు, జస్టిస్ వంగాల ఈశ్వరయ్య, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా పాఠశాలల్లో తొమ్మిది రకాల వసతుల కల్పన అంశంపై ముఖ్యమంత్రి అధికారులతో చర్చించారు. నాడు- నేడు కార్యక్రమం కింద చేపడుతున్న పనుల్లో నాణ్యత తగ్గకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెండో విడత, మూడో విడత కింద చేపట్టాల్సిన పనులు, టెండర్ల ప్రక్రియపై ఆరా తీశారు. ఈ క్రమంలో మే మధ్యంతరంలో టెండర్ల ప్రక్రియ ప్రారంభిస్తామని, టెండర్లు ఖరారు కాగానే పనులు మొదలుపెడతామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. అదే విధంగా పాఠశాల నిర్వహణపై తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. కొంతమంది రూ.1,000 కంటే ఎక్కువ డబ్బులు ఇస్తున్నారని తెలిపారు.

మధ్యాహ్న భోజనంలో కొత్త మెనూ పెట్టిన తర్వాత పిల్లలు చాలా ఇష్టంగా తింటున్నారని.. ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల వలస ప్రారంభమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాడు- నేడు కింద చేపట్టాల్సిన పనులపై సీఎం జగన్ అధికారులకు మరిన్ని సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఏప్రిల్ నుంచి అన్ని జిల్లాల్లో నాణ్యమైన బియ్యం పంపిణీని దశలవారీగా అమలు చేయాలన్నారు.

**ప్రైవేటు స్కూళ్లు, కాలేజీల్లో పరిస్థితులపై చర్చ**

సమీక్షా సమావేశంలో భాగంగా ప్రైవేటు పాఠశాలలు, కాలేజీల పరిస్థితులపై కూడా సీఎం, అధికారులు చర్చించారు. చాలా చోట్ల నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని, కనీస ప్రమాణాలు పాటించడంలేదని ఈ సందర్భంగా అధికారులు తరువాయి 2లో..

### బోడో ఒప్పందం

# చారిత్రాత్మకం

- గత ప్రభుత్వాలు ఈశాన్యరాష్ట్రాలను పట్టించుకోలేదు
- హింసకు తావు లేకుండా శాంతియుత వాతావరణం
- ప్రధాని నరేంద్ర మోదీ



గుహావటి : గత డిసెంబర్‌లో పార్లమెంట్‌లో పౌరసత్వ సవరణ చట్టం బిల్ పాస్ అయి అమల్లోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారి ప్రధాని నరేంద్ర మోదీ ఈశాన్య రాష్ట్రంలో శుక్రవారం పర్యటించారు. గత ప్రభుత్వాలు ఈశాన్య రాష్ట్రలను ఏమాత్రం పట్టించుకోలేదని మోదీ తెలిపారు. కొన్ని దశాబ్ధాలుగా బోడో మిలిటెంట్లతో ఈ ప్రాంతం నిరసన, హింసతో అట్టుడికిపోయేదని, కొన్ని వేలమంది తమ ప్రాణాలు కూడా కోల్పోయారని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోక్రాఝర్ ప్రాంతంలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న మోదీ బోడో వేడుకను తరువాయి 2లో..

# ప్రభుత్వంపై బాబు విమర్శలు తగవు

**ఆరు లక్షలకు పైగా కొత్త పింఛన్లు మంజూరు చేశాం**

**మంత్రి బొత్స సత్యనారాయణ**



తాడేపల్లి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. శుక్రవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. గత టీడీపీ ప్రభుత్వం కంటే పెన్షన్లు అదనంగానే ఇచ్చామని.. 7 లక్షల పింఛన్లు తొలగించామని టీడీపీ ప్రచారం చేయడం దారుణమన్నారు. ఆరు లక్షలకు పైగా కొత్త వారికి పెన్షన్లు మంజూరు చేశామని.. అనర్హుల జాబితా మరోసారి పరిశీలించి అర్హులైన వారికి పింఛన్లు ఇస్తామని వివరించారు. ప్రభుత్వంపై బురద చల్లాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని.. ఆయన కుతంత్రాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని చెప్పారు.

**ఏపీ అభివృద్ధి నిరోధకుడు చంద్రబాబు**

కియా పరిశ్రమ తరలిపోతుందనే టీడీపీ నేతల దుష్ప్రచారంపై మంత్రి బొత్స తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి ఇప్పుడు కొత్త డ్రామాలాడుతున్నారని నిప్పులు చెరిగారు. రోడ్డు మీద వెళ్లే వాళ్లకు సూటు బూటు వేసి సమ్మిట్‌లు నిర్వహించారని.. రాష్ట్రం ఆర్థికంగా, పారిశ్రామికంగా నష్టపోవాలన్నదే చంద్రబాబు ఆలోచన అని దుయ్యబట్టారు. రాష్ట్రం అభివృద్ధి చెందకుండా ఆయన దుర్మార్గపు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో తరువాయి 2లో..

### 'కియా' తరలింపు

# వార్తలు అవాస్తవం

**బాబువి అబద్ధాల ప్రచారం**

**ఏపీ పరిశ్రమలశాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి**



న్యూఢిల్లీ : కియా మోటార్స్ తరలిపోతుందన్న వార్తలు అవాస్తవమని ఆ సంస్థ స్పష్టం చేసింది. కియా మోటార్స్‌లో పూర్తి స్థాయి ఉత్పత్తి చేయాలన్నదే తమ లక్ష్యమని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ చెప్పారు. పూర్తి నిబద్ధతతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో పని చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుత తయారీ పరిశ్రమను తరలించే యోచన లేదని అన్నారు. అనంతపురం పరిశ్రమను ప్రపంచ శ్రేణిగా తరువాయి 2లో..

### ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

# నేడు విశాఖకు రాక

**8, 9, 10 తేదీలలో నగరంలో పర్యటన**



విశాఖ సిటీ : విశాఖలో మూడు రోజుల పాటు పర్యటన నిమిత్తం భారత ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు నేడు విశాఖ చేరుకోనున్నారు. ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి ఉదయం బయలుదేరి విశాఖ విమానాశ్రయానికి చేరుకుని ఐఎన్ఎస్ డేగాకు చేరుకుంటారు. అక్కడ భారత నాకౌదళ సిబ్బంది సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరిస్తారు. అనంతరం తూర్పు నావికాదళ ప్రధాన కార్యాలయానికి చేరుకుంటారు. అక్కడి నుండి రోడ్డు మార్గం గుండా గీతం విశ్వవిద్యాలయానికి చేరుకుని ఆచార్య కోనేరు రామకృష్ణారావు రాసిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం కిర్లంపూడి లేఅవుట్‌లోగల తన ఇంటికి చేరుకుని తరువాయి 2లో..


## ఆర్గానిక్ సాగుకు 'పెర్‌ఫెక్ట్'

**విశాఖలో ఫిబ్రవరి 7, 8, 9 తేదీలలో 'విశాఖ ఆర్గానిక్ మేళా'**
**ఎ.ఎస్.రాజా కాలేజ్ గ్రౌండ్స్, గ్లోబల్ గ్రీన్ స్టాల్ నెం. 93**






మీ ఇంటిముందున్న ఖాళీ స్థలాన్నిగానీ, మీ ఇంటి డాబానుగానీ, మీ బాల్కనీ గానీ పూలు, పళ్ళు, కూరగాయల తోటగా మలచుకోండి. అదీ ఆర్గానిక్ తోటగా పెంచండి. ఈ తోటలు ఏపుగా పెరగడానికి మేం అందిస్తున్నాం వృక్ష ఆయుర్వేదం ద్వారా తయారు చేయబడిన **'పెర్‌ఫెక్ట్'** మందును. దేశ వ్యాప్తంగా రైతుల ఆదరణ చూరగొన్న **'పెర్‌ఫెక్ట్'** మందు కేవలం 2ఎంఎల్‌ను లీటరు నీటిలో కలుపుకొని స్ప్రే చేయడం ద్వారా పూల మొక్కలైనా, పళ్ళమొక్కలైనా కూరగాయల సాగుకైనా **'పెర్‌ఫెక్ట్'**గా సరి పోతుంది. ప్రతి 10-15 రోజులకోసారి దీనిని స్ప్రే చేయడం ద్వారా మొక్క చీడపీడల బారిన పడకుండా ఏపుగా ఎదగడమే కాక అధిక దిగుబడికి తోడ్పడుతుంది.

**రసాయన, విషపూరిత ఎరువుల రహిత కూరగాయల సాగు**

విశాఖ నగరంలో స్థలాభావంతో టెర్రేస్ గార్డెనింగ్‌కు మంచి ఆదరణ లభిస్తోంది. టెర్రేస్ గార్డెనింగ్‌లో సేంద్రీయసాగు చేయుటకు **'పెర్‌ఫెక్ట్'** వాడకం అద్భుతమైనది. మొక్కలను తెగుళ్ళ బాధనుంచి కాపాడడమే కాకుండా ఏపుగా పెరగడానికి అధిక దిగుబడి పొందడానికి దోహ దపడుతుంది. పూలసాగుకైనా, పళ్ళ సాగుకైనా, కూరగాయల సాగుకైనా అనువైనది.

**విశాఖలో ఆర్గానిక్ మేళా**

విశాఖనగరంతోపాటు ఉత్తరాంధ్ర ప్రజలకు, రైతులకు ఆధునిక వ్యవసాయాన్ని సేంద్రీయ సాగును పెంపొందించడానికి ఫిబ్రవరి 7, 8, 9 తేదీలలో ఎంవిపి కాలనీలోని ఎ.ఎస్.రాజా కాలేజ్ గ్రౌండ్స్‌లో విశాఖ ఆర్గానిక్ మేళాను ఏర్పాటు చేయడం జరిగింది. ఇంటిచుట్టూ, మిద్దెలపైనా ఆర్గానిక్ తోటలు పెంచుకోవడానికి చక్కగా ఉపయోగపడే **'పెర్‌ఫెక్ట్'** మందును, బెంగళూరుకు చెందిన గ్లోబల్ గ్రీన్ ఆగ్రో సంస్థ స్టాల్ ఏర్పాటు చేసింది. స్టాల్ నెంబరు 93 ను సందర్శించి, మరిన్ని వివరాలు పొందవచ్చు.

**పెర్‌ఫెక్ట్ స్టాల్ నెం. 93 , ఎ.ఎస్.రాజా కాలేజ్ గ్రౌండ్స్, ఫిబ్రవరి 7 నుంచి 9 వరకు ప్రదర్శన**
**ఫోన్: 94482 74211**

**మరిన్ని వివరాలకు కొనుగోలుదారులు, రైతులు , వినియోగదారులు తమ కార్యాలయాన్ని గ్లోబల్ గ్రీన్ అగ్రినోవా, 123-ఎ, 4వ క్రాస్, 27వ మెయిన్, సెక్టర్-1, హెచ్ఎస్ఆర్ లే అవుట్, బెంగళూరు చిరునామా గానీ లేదా 94482 74211 ను గానీ 080-2258 1401 నందుగానీ సంప్రదించవచ్చు.**

**ఆర్గానిక్ ఎక్స్‌పో : ఎంవిపి కాలనీ, ఎ.ఎస్.రాజా కాలేజ్ గ్రౌండ్స్, విశాఖపట్నం, ఫిబ్రవరి 7 నుంచి 9 వరకు** | **Stall No. 93**





# అంతకాపల్లి పంచాయతీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## నాలుగు కోట్ల 78 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన




సబ్బవరం : మండలంలోని అంతకాపల్లి పంచాయతీలో నాలుగు కోట్ల 78 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే అదీప్ రాజు శంకుస్థాపన చేశారు. పెందుర్తి ఎమ్మెల్యే అదీప్రాజు కు మహిళలు నుదుటిన కుంకుమ దిద్ది హారతిలు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు వైసిపి నాయకులు భారీ కటౌట్లతో, కోలాటాలతో, తీన్మార్ డబ్బులతో, భారీ మందుగుండు సామగ్రితో, కన్నుల పండుగగా ఆలయ అర్చకులు రవితేజ శర్మ పంతులు పూర్ణకుంభంతో వైసిపి నాయకులు ఎమ్మెల్యే అదీప్ రాజు కు ఘనంగా స్వాగతం పలికారు రావలమ్మపాలెం గ్రామం పాల సెంటర్ నుంచి ఎడ్ల బండిపై ఎమ్మెల్యే అదీప్ రాజు ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు అదీప్ రాజు పాల్గొని ముందుగా శ్రీ అభయ ఆంజనేయ స్వామిని, సీతా రాముల వారిని దర్శించుకున్నారు అనంతరం సి సి రోడ్డు నిర్మాణానికి 2 కోట్ల 76 లక్షల 80 వేల రూపాయలతో నిర్మాణానికి శంకుస్థాపన చేశారు, 81 లక్షల 90 వేల రూపాయలతో సీసీ డ్రైన్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ,గ్రామ సచివాలయం మొదటి అంతస్తు నిర్మాణానికి 25 లక్షలతో శంకుస్థాపన చేశారు ,పి డబ్ల్యు ఎస్ వాటర్ ట్యాంక్ 12 లక్షల తో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్ ను ప్రారంభోత్సవం చేశారు, పశు వైద్యశాల నూతన భవన నిర్మాణానికి 30 లక్షల 50 వేలు రూపాయలు నిధులతో శంకుస్థాపన చేశారు , నాడు నేడు ద్వారా జడ్పీహెచ్ హైస్కూల్ అదనపు తరగతి గదులకు 45 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేసారు, ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ స్కూల్ కాంపౌండర్ వాల్ నిర్మాణానికి ఆరు లక్షల 80 వేలు రూపాయలు నిధులతో శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా రావులమ్మపాలెం గ్రామంలో జరిగిన బహిరంగ సభలో పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 80 శాతం అమలు చేశారన్నారు వైయస్సార్ సిపి పార్టీ అధికారంలోకి వచ్చే ఏడు నెలల్లోనే అనేక సంక్షేమ పథకాలు ఇచ్చారన్నారు నిరుద్యోగులకు సుమారు 5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి దక్కిందన్నారు. వృద్ధులకు వితంతువులకు పెన్షన్లు వైయస్సార్ భరోసా అమ్మ ఒడి తదితర అనేక సంక్షేమ పథకాలు ఇచ్చారన్నారు. అంతకాపల్లి పంచాయతీలో వైఎస్సార్ రైతు భరోసా 1078మందికి ఒక కోటి 75 లక్షలు రూపాయలు ఇచ్చారన్నారు అలాగే అమ్మ ఒడి 371 మందికి యాభై ఆరు లక్షలు రూపాయలు ఇచ్చారన్నారు . ఉత్తరాంధ్ర జిల్లాలు అన్ని ప్రాంతాలు అభివృద్ధి వికేంద్రీకరణ కాయ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విశాఖపట్నం ఎగ్జిక్యూటివ్ రాజధానిగా చేస్తున్నారన్నారు దీనిని కొందరు టిడిపి నేతలు వ్యతిరేకిస్తున్నారు వారు ఉత్తరాంధ్ర ద్రోహులుగా మిగిలిపోతారని విమర్శించారు రావులమ్మపాలెం గ్రామంలోని కళ్యాణమండపానికి 20 లక్షల నిధులు మంజూరు చేశారన్నారు అలాగే అంతకపల్లి గ్రామాల్లోని కళ్యాణ్ మండపానికి 5 లక్షలు నిధులు మంజూరు చేశారన్నారు ఈ సందర్భంగా జిల్లా విఆర్వో సంఘం అధ్యక్షుడు సబ్బవరపు రామకాసు ,మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాలనాయుడు, ఆర్ఇసిఎస్ డైరెక్టర్ సబ్బవరపు నారాయణమూర్తి ముగ్గురు కలిసి ఎమ్మెల్యే అదీప్ రాజ్ సతీమణి శిరీషను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కె రమాదేవి, ఎంపీడీవో రమేష్ నాయుడు, రాష్ట్ర వైసిపి పార్టీ కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కోటాన రాము, బైలపూడి జయరామ్, వనం అచ్చం నాయుడు, తుంపాల అప్పారావు ముమ్మన దేముడు, మాజీ ఆర్ ఇ సి ఎస్ డైరెక్టర్ సబ్బవరపు నారాయణ మూర్తి మాజీ ఎంపిపి సబ్బవరపు ముత్యాలనాయుడు, గొర్లి ఉమామహేశ్వరరావు, మల్ల కోటేశ్వరరావు బోకం రామునాయుడు గవర శ్రీనివాసరావు, సాలాపు వెంకటేశ్వరరావు కాపుశెట్టి శేషుబాబు ,కర్రి బాబు ,బొడ్డేటి మహాలక్ష్మి నాయుడు, సబ్బవరపు నాగభూషణం, పల్లా కృష్ణ , శరగడం రాము, గొర్లి అప్పారావు, గొర్లి ఎర్రన్నాయుడు, రావాడ శ్రీరామ్మూర్తి, గొంప రమణ తదితరులు పాల్గొన్నారు.



# కాశీ రైలు ఏమయ్యింది!

**- విశాఖ డివిజన్ లేదు.. జోన్ రాదు - చోద్యం చూస్తున్న 25 మంది ఎంపీలు**

**- లోక్‌సత్తా పార్టీ వర్కింగ్ అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ**



విజయనగరం : విశాఖ కేంద్రంగా కొత్త జోన్‌ని గత ఏడాది ఫిబ్రవరి 27న కేంద్రం ప్రకటించి ఏడాది కావస్తున్నా కేంద్ర ప్రభుత్వం 2020-21 సంవత్సరానికి విడుదల చేసిన బడ్జెట్‌లో కనీసం ప్రస్తావించకపోవడం తీరని అన్యాయమని అసలు జోన్ ఉందో లేదో, డివిజన్ ఉందో లేదో కూడా తెలియని పరిస్థితి నెలకొందని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా విశాఖ నుండి కాశీ వెళ్లే రైలు ఉండాలని ఉత్తరాంధ్ర ప్రజల కోరకుంటున్నారని కనీసం కేంద్రం పట్టించుకోలేదని సేవా రంగంలో ఉండాల్సిన రైల్వే పూర్తి వ్యాపార రంగంగా మారిపోయిందని ఉత్తరాంధ్రకు, రాష్ట్రానికి రైల్వే పరంగా తీరని అన్యాయం జరుగుతుందన్నారు. 25 మంది ఎంపీలు కనీసం స్పందించపోవడం తీరని అన్యాయమని, కొత్త ప్రాజెక్టులు, కొత్త రైళ్ల ప్రస్తావన లేని రైల్వే బడ్జెట్ ప్రజలు పెదవి విరుస్తున్నారని, ఏపీ రాజధాని అమరావతి అనుసంధాన రైల్వే ప్రాజెక్టుకు తాజా కేంద్ర బడ్జెట్‌లో ఎలాంటి నిధులు కేటాయించలేదని ఈ ప్రాజెక్టుని కోల్డ్ స్టోరేజీలో పెట్టమని దక్షిణ మధ్య రైల్వేజోన్ జనరల్ మేనేజర్ గజానన్ మాల్యా ప్రకటించడం రాష్ట్ర ప్రజలపై కేంద్ర పాలకులకు ఉన్న గౌరవం అర్ధమవుతుందని అన్నారు. విశాఖ డివిజన్, జోన్‌ని కూడా కోల్డ్ స్టోరేజీలో పెట్టేసి ఉంటారని భీశెట్టి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 25 మంది ఎంపీలు కేంద్రంపై వత్తిడి తెచ్చి కొత్త ప్రాజక్టులు, రైళ్లు సాధించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు నాగభూషణం, రాజారావు, రమేష్, శ్రీను, చిన్నారావు, ఆదిబాబు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత పాటించాలి

**- ఆవరణల్లో మొక్కలు తప్పనిసరిగా వుండాలి - గంట్యాడలో కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**



విజయనగరం : పచ్చదనం, పరిశుభ్రతలో ప్రభుత్వ కార్యాలయాలు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, కార్యాలయాల ఆవరణలన్నీ పచ్చదనంతో నిండి ఆహ్లాదకర వాతావరణం కలిగి వుండాలని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజ వహర్ లాల్ పేర్కొన్నారు. పచ్చదనం, పరిశుభ్రత వున్నపుడే ఆరోగ్యకర వాతావరణం ఏర్పడుతుందని, కొత్తగా ఏర్పడిన గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాల్లో ఈ రెండు అంశాలు తప్పనిసరని చెప్పారు. కార్యాలయాల్లో అపరిశుభ్ర వాతావరణం వుంటే సహించేది లేదని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో గ్రామ సచివాలయాలను తనిఖీ చేస్తామని, అక్కడ వసతులతో పాటు పరిశుభ్రత కూడా పాటించి గ్రామస్థులకు ఆదర్శంగా నిలవాలన్నారు. గంట్యాడ మండల తహశీల్దార్ కార్యాలయం, మండలపరిషత్ కార్యాలయాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంపిడిఓ కార్యాలయంలో అన్ని గదులను పరిశీలించారు. ఉపాధిహామీ ఏ.పి.ఓ. వుండే గదిలో బస్తాల్లో కాగితాలు నింపి నేలపై వుంచటాన్ని గమనించి దానిపై ఎంపిడిఓ నిర్మలాదేవిని ప్రశ్నించారు. సామాజిక తనిఖీకి చెందిన పత్రాలను సంచుల్లో ప్యాకింగ్ చేశామని చెప్పడంతో ఒక ర్యాక్‌ను ఏర్పాటు చేసుకొని అందులో పత్రాలను భద్రపరచాలని వాటిని నేలపై వుంచడం సరికాదన్నారు. కార్యాలయాలను పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దడానికి డబ్బు అవసరం లేదని, ఆవిధంగా వుంచాలన్న సంకల్పం అవసరమన్నారు. సమావేశ మందిరంలో దివ్యాంగులకు పంపిణీ చేయాల్సిన ఉపకరణాలు వుంచడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వాటిని స్టోర్‌రూంలో భద్రపరచవచ్చున్నారు. చుట్టుపక్కల నివసిస్తున్న వారు ఈ చెత్తను ఇందులో పారబోస్తున్నట్టు తెలపడంతో వారందరికీ నోటీసులు ఇవ్వాలన్నారు. నెలరోజుల తర్వాత మళ్లీ ఈ కార్యాలయాల ప్రాంగణాన్ని సందర్శిస్తానని, కలెక్టర్ కార్యాలయం ఎలా వుంటుందో ఇక్కడి ప్రాంగణం కూడా అదే తరహాలో వుండాలన్నారు. ఆవరణలో ఎంతో స్థలం వున్నప్పటికీ మొక్కలు నాటకపోవడంపై ప్రశ్నించారు. ఎక్కడా తనకు ప్లాస్టిక్ సంచులు వంటివి కనిపించడానికి వీల్లేదని, విషతుల్యం చేసే వయ్యారిభామ వంటి మొక్కలు కూడా కనిపించరాదని చెప్పారు. ఈపర్యటనలో మండల ప్రత్యేక అధికారి రాజేశ్వరి, ఎంపిడిఓ నిర్మలాదేవి, తహశీల్దార్ స్వర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంవిజిఆర్ ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం



విజయనగరం : స్థానిక ఎంవిజిఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో డెంకాడ మండలం రఘుమండ గ్రామంలో రంఎడవ రోజు శుక్రవారం ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం కొనసాగింది. మొదటి రోజు పచ్చదనం పరిశుభ్రత అనే అంశంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఎంవిజిఆర్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఇక్కడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధులు ప్రభలకుండా అరికట్టవచ్చునని విద్యార్థులు సూచించారు. రెండవ రోజు ఎంవిజిఆర్ కళాశాల, మహారాజా వైద్య విజ్ఞాన సంస్థ సంయుక్తంగా ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఇందులో సుమారు 300 మంది రోగులు తమ ఆరోగ్య సమస్యలను వైద్యులతో పరీక్షించుకున్నారు.

ఆరోగ్య శిబిరానికి విచ్చేసిన వారందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శుక్లాలు మొదలగు సమస్యలు ఉన్న రోగులను ఆపరేషన్ నిమిత్తం పెద్దాసుపత్రిని సంప్రదించాలని కోరారు. అనంతరం భోజనంలో ఉండాల్సిన పోషకాల గురించి అవగాహన కల్పించారు. ఎంవిజిఆర్ ఇంజనీరింగ్ కళాశాల నిర్వహించిన ఈ ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా.సర్వారావు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ శరత్ చంద్ర, పంచాయతీ సెక్రటరీ భాగ్యరాజ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, మిమ్స్ వైద్యులు డా.రాజశేఖర్‌రెడ్డి, అనీష్, డా.సౌమ్య, డా.ఇంద్రజ, డా.ప్రఫుల్లా, డా.శ్రుతి, ఎంవిజిఆర్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.వి.ఎల్.రాజు విద్యార్థులను అభినందించారు.

# గాఢ నిద్రలో గ్రామ సింహం

**- తహసీల్దార్ కార్యాలయాన్ని నివాసంగా మార్చుకున్న వీధి కుక్కలు**



దేవరాపల్లి : తహసీల్దార్ కార్యాలయంలోని వి ఆర్ ఓ ల గది వీధి కుక్కలకు నిలయంగా మారింది . విధి నిర్వహణలో ఉండాల్సిన అధికారులు బయట ఉంటే, వీధుల్లో ఉండాల్సిన కుక్కలు కార్యాలయాల గదుల్లో దర్శనమిస్తున్నాయి. అందుకు నిదర్శనమే ఈ దృశ్యం.

మొదటి పేజీ తరువాయి

## ‘కియా’ తరలింపు వార్తలు అవాస్తవం

తయారు చేయాలని భావిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలి పోతున్నాయని చంద్రబాబు నాయుడు దుష్ప్రచారం చేస్తున్నారని ఏపీ పరిశ్రమలశాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఉన్న ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. మా ప్రభుత్వంపై నమ్మకంతో కియా మోటార్స్ మరొక పరిశ్రమను కూడా పెట్టబోతోంది. జూలై నెలలో మరో కియా ప్లాంట్ వస్తుంది. కియా మోటార్స్ తమిళనాడుకు వెళ్తోందని టీడీపీ నేతలు ప్రచారం చేశారు. కానీ, కియా మోటార్స్‌తో మాట్లాడలేదని తమిళనాడు ప్రభుత్వమే స్వయంగా చెప్పింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై నమ్మకంతో పెట్టుబడులు పెడుతున్నారు. ఒప్పందాలను

## బోడో ఒప్పందం చారిత్రాత్మకం

ఒక పండుగలా జరుపుకోవాలని అక్కడి ప్రజలకు పిలుపునిచ్చారు. ఇలాంటి సమయంలో అస్సాం రాష్ట్రంలో శాంతి మంత్రం కోసమే బోడో వంటి చారిత్రాత్మక ఒప్పందం చేసుకున్నట్లు గుర్తుచేశారు.

ప్రధాని మాట్లాడుతూ.. ఆల్ బోడో స్టూడెంట్స్ యూనియన్ (ఎబిఎస్‌యూ), నేషనల్ డెమోక్రాటిక్ ఫ్రంట్ ఆఫ్ బోడోలాండ్(ఎన్‌డిఎఫ్‌బి), బిటిసి చీఫ్ హగ్రమా మొహిలరీ, అస్సాం ప్రభుత్వం బోడో ఒప్పందం సక్రమంగా జరగడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. వారందరికి తాను మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మోదీ తెలిపారు. చారిత్రాత్మకమైన బోడో ఒప్పందం ద్వారా ఇక నుంచి అస్సాం ప్రాంతం అభివృద్ధి బాటలో పయనించనుందని మోదీ వెల్లడించారు. అస్సాంలో బోడో డామినేట్ ప్రాంతంలో శాంతి నెలకొనాలనే ఉద్దేశంతో జనవరి 27న కేంద్ర ప్రభుత్వంతో నేషనల్ డెమొక్రాటిక్ ఫ్రంట్ ఆఫ్ బోడోలాండ్, అల్ బోడో స్టూడెంట్స్ యూనియన్, ఇతర పౌర సమాజ సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి.ఈ ఒప్పందం జరిగిన రెండు రోజులకే వేల సంఖ్యలో బోడో మిలిటెంట్లు వచ్చి తమ ఆయుధాలు సరెండర్ చేశారని మోదీ పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాలపై పట్ల గత ప్రభుత్వాల్లాగా కాకుండా తమ ప్రభుత్వం ఎంతో ప్రేమ చూపుతోందన్నారు. ఒకప్పుడు కేంద్రం ఎలాంటి నిధులు ఇస్తుందోనని ఈశాన్య రాష్ట్రాలు ఎదురుచూసేవని... కానీ ఇప్పుడు అవే ఈశాన్య రాష్ట్రాలు దేశాభివృద్ధిలో కీలకంగా మారాయని మోదీ తెలిపారు. చారిత్రాత్మక బోడో ఒప్పందం ద్వారా ఇకపై ఈ ప్రాంతంలో హింసకు తావు లేకుండా శాంతియుత వాతావరణం కోసం కృషి చేయాలని మోదీ పిలుపునిచ్చారు.

పౌరసత్వ సవరణ చట్టం అమలు తర్వాత తాను ఈశాన్య రాష్ట్రంలో అడుగుపెడితే కర్రలతో తనను తరిమి కొడతారని కొందరు వాఖ్యానించినట్లు మోదీ పేర్కొన్నారు. ’ ఈరోజు నేను ఈశాన్య రాష్ట్రంలో అడగుపెట్టాను. ఏ ఒక్కరు నాపై కర్రలతో దాడి చేయకపోగా నన్ను సాధరంగా ఆహ్వానించారు. నా వెనుక వేల సంఖ్యలో అక్కా, చెల్లెమ్మల ఆశీర్వాదం ఉన్నంత వరకు నన్ను ఎవరు తరిమికొట్టలేరని ప్రధాని మోదీ రాహుల్ గాంధీని ఉద్దేశించి ట్విటర్ వేదికగా పరోక్షమైన వ్యాఖ్యలు చేశారు.

## ఉన్నత ప్రమాణాలు, నాణ్యతతో కూడిన విద్యనందించాలి

తెలిపారు. ఏదైనా జరగరానిది జరిగితే.. పెద్ద సంఖ్యలో పిల్లలకు ముప్పు పొంచి ఉన్న పరిస్థితులు కూడా ఉన్నాయని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు. అధిక ఫీజులపై కూడా దృష్టిపెట్టాలని అధికారులకు సూచించారు.

***మనబడి నాడు-నేడు.. తొలి విడత కార్యక్రమం ప్రగతి***

15,715 పాఠశాలల్లో తొలి విడత మనబడి నాడు-నేడు కార్యక్రమం

8853 ప్రై%మరీ స్కూళ్లు, 3068 అప్పర్‌ప్రైమరీ స్కూళ్లు, 2457 హైస్కూళ్లు, 1337 రెసిడెన్షియల్ స్కూళ్లు

మొత్తంగా 15,072 స్కూళ్లకు రూ. 3,373 కోట్లతో ప్రతిపాదనలు పూర్తి

14,843 స్కూళ్లకు పరిపాలనా పరమైన అనుమతులు

14,591 స్కూళ్లలో తల్లిదండ్రుల కమిటీలతో అవగాహన ఒప్పందం

12,647 స్కూళ్లలో పనులకు భూమి పూజ

బ్యాంకు ఖాతాలు తెరిచిన 14,851 విద్యా కమిటీలు

***రెండో విడతలో నాడు-నేడు***

9476 ప్రాథమిక పాఠశాలలు, అప్పర్ ప్రైమరీ స్కూళ్లు 822, హైస్కూళ్లు 2771, ప్రభుత్వ హాస్టళ్లు 1407, జూనియర్ కళాశాలలు 458... మొత్తంగా 14,934

***మూడో విడతలో నాడు-నేడు***

15,405 ప్రైమరీ స్కూళ్లు, అప్పర్ ప్రైమరీ స్కూళ్లు 216 , హైస్కూల్స్ 41, రెసిడెన్షియల్ స్కూళ్లు 63, గవర్నమెంటు హాస్టళ్లు 248, జూనియర్ కళాశాలలు 18, మూడో విడతలో మొత్తంగా 15,991.

## ప్రభుత్వంపై బాబు విమర్శలు తగవు

ఎవరూ పెట్టుబడులు పెట్టకూడదని చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారని మండిపడ్డారు.

టీడీపీ ఎంపీలు అలా చెప్పటం దారుణం..

పార్లమెంటులో టీడీపీ ఎంపీలు అబద్ధాలు చెప్పటం దారుణమని.. మిలీనియం టవర్స్‌లో ఉన్న కంపెనీలను ఖాళీ చేయమని తాము నోటిసులు ఇవ్వలేదన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ బిల్లు ఎప్పుడైతే అసెంబ్లీ లో పెట్టామో... అప్పటి నుంచే ప్రక్రియ ప్రారంభమైందని వెల్లడించారు. తదుపరి కార్యక్రమాలన్నీ అడ్మినిస్ట్రేషన్ లో అంతర భాగాలేనని వివరించారు. రాజ్యాంగ పరంగానే జీవో లు ఇస్తున్నామని పేర్కొన్నారు. కోర్టులను గౌరవిస్తూనే కార్యక్రమాలు చేపడుతున్నామని.. ఉద్యోగులకు సమస్యలు ఉంటే తమతో చర్చిస్తారని వెల్లడించారు.

ప్రజలు అదే కోరుకుంటున్నారు..

ప్రజలందరూ రాజధాని త్వరగా తరలించాలని కోరుకుంటున్నారు. కార్యాలయం ఎక్కడ ఉండాలనేది ప్రభుత్వం ఇష్టం. గత ప్రభుత్వం నోటి మాట తో ముందుకు వెళ్ళింది. విజిలెన్స్ కార్యాలయం విజయవాడలో ఉండాలని చట్టం లో ఉందా?.. పరిపాలన సౌలభ్యం కోసమే విజిలెన్స్ కార్యాలయం తరలిస్తున్నామని బొత్స పేర్కొన్నారు. బలవంతపు భూ సేకరణ చేసిన భూములు వెనక్కి ఇవ్వమని రైతులు కోరారని.. రోడ్లు కింద పోయే భూములు వేరేచోట ఇవ్వమని రైతులు అడిగారని తెలిపారు. దీన్ని పరిశీలించమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారని మంత్రి బొత్స వెల్లడించారు.

## ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు నేడు విశాఖకు రాక

రాత్రి బసచేస్తారు. 9వ తేదీ నగరంలోనే ఉంటారు. 10వ తేదీ ఉదయం ప్రత్యేక విమానంలో తిరుగుపయనమౌతారు.

### ఉపరాష్ట్రపతి పర్యటనకు ఏర్పాట్లలో ఏ విధమైన లోపాలు ఉండకూడదు

***జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ అధికారులకు ఆదేశం***

విశాఖపట్నంః ఏర్పాట్లలో ఏ విధమైన లోపాలు ఉండకూడదని జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. భారత ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు నగరంలో ఈ నెల 8వ తేది నుండి 10వ తేదీ వరకు పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కాన్వాయ్‌కు సంబంధించి రవాణా శాఖ డిటిసి వాహనాలు ఏర్పాట్లు చూసుకోవాల న్నారు. పారిశుద్ధ్యంపై జివిఎంసి అధికారులు

చూసుకోవాలని, పోలీసు బందోబస్తు గూర్చి పోలీసులు చూసుకోవాలన్నారు. మెడికల్ కు సంబంధించి ఏర్పాట్లను చూసుకోవాలని కింగ్ జార్జ్ హాస్పిటల్ పర్యవేక్షకులు డా. అర్జున్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. శ్రీదేవి, డిసిపి రంగారెడ్డి, విశాఖపట్నం ఆర్డీవో పెంచల కిషోర్, ఉప రవాణా కమిషనర్ రత్నం, డిఆర్డిఎ పి.డి. విశ్వేశ్వరరావు, డిపిఓ గోవిందరావు, ఉప కలెక్టర్లు కెజిహెచ్ పర్యవేక్షకులు అర్జున్, ట్రాఫిక్ ఎసిపి పాపారావు, కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి ఎ. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ‘కియా’ తరలింపు వార్తలు అవాస్తవం

గౌరవిస్తూ అమలు చేస్తున్నాం. శ్రీ సిటీ కంటే మెరుగైన దానిని తీసుకొచ్చేందుకు పాలసీ రూపొందిస్తున్నాం. చంద్రబాబు దిగజారి మాట్లాడడం బాధాకరం. మా ప్రభుత్వాన్ని, ప్రజలను ఇబ్బంది పెట్టడానికే ఇలాంటి ప్రచారం చేస్తున్నారు. రాజధాని కేంద్రీకృతంగా మాత్రమే అభివృద్ధి జరగాలనేది మా లక్ష్యం కాదు. అన్ని ప్రాంతాల్లో ఆర్థిక అభివృద్ధి జరగాలిఅని మంత్రి పేర్కొన్నారు.

# పశ్చిమ దేశపు పంచజ్యోతిర్లింగయాత్రకు ఐఆర్‌సీటీసీ ప్రత్యేక రైలు

విశాఖ సిటీః భారతదేశం దైవాలయాలకు ప్రసిద్ధి. ముఖ్యంగా జ్యోతిర్లింగ యాత్ర హిందువులకు పరమ పవిత్రమైనదిగా భావిస్తారు. ఇందుకు సంబంధించి ఐఆర్ సీటీసీ సంస్థ వారు పశ్చిమ భారత దేశంలో గల పంచ జ్యోతిర్లింగ యాత్రను నిర్వహించనున్నట్లు ఐఆర్‌సీటీసీ రీజనల్ మేనేజర్ కౌశిక్ బెనర్జీ తెలిపారు. శుక్రవారం నగరంలోని విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 6వ తేదీ నుంచి 16 వరకు (11 రోజుల పాటు) పశ్చిమ భారత దేశపు పంచజ్యోతిర్లింగాలైన ఉజ్జయిని, ఓంకారేశ్వర్, సోమనాధ్, ద్వారక, షిర్డి, నాసిక్ ప్రాంతాలను దర్శింపజేస్తామన్నారు. ప్రత్యేక టూరిస్టు రైలు ప్యాకేజీ ధర మనిషి ఒక్కింటికి (స్లీపర్ క్లాస్) ధర 11,445 రూపాయలుగా నిర్ణయించడమైనదని తెలిపారు.

# హాస్టల్ పిల్లలకు భవిష్యత్‌పై భరోసా కల్పించాలి

### మరో మారు వారికి మోటివేషన్‌కై రంగం సిద్ధం



నర్సీపట్నంః మీ శక్తి ఉన్నంత వరకూ, ఉద్యోగం వచ్చే వరకూ ఉన్నత చదువులకై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఏఎస్‌డబ్ల్యూఒ టి.సత్యనారాయణ తెలిపారు. 2వ సారి హాస్టల్ పిల్లలకు ఆత్మస్థైర్యం కలిగే విధంగా అవగాహన నిర్వహించాలని, హెచ్‌ఎంలు, పోలీసులతో ఆత్మవిశ్వాసం కలిగే విధంగా కార్యక్రమం చేపట్టాలని సోషల్ హాస్టల్ వార్డెన్‌లను సూచించారు. రెండవ శనివారం, ఆదివారాల్లో కార్యక్రమం చేపట్టాలన్నారు. ఇప్పటికే ఏపిఆర్‌ఎస్ ఎంట్రన్స్ రాయించామన్నారు. విశాఖ రాజధాని నేపధ్యంలో చదువుకి అందరూ ప్రాధాన్యత ఇవ్వాలని కోరాలన్నారు. స్కూల్ సిబ్బంది కూడా ప్రతీ రోజూ వస్తారన్నారు. మంచి ఫలితాలు సాధనకై అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూఒలందరూ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

కోటవురట్లః కోటవురట్ల తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి చెందాడు. గొలుగొండ మండలం పాకలపాడు గ్రామానికి చెందిన కిల్లాడ ఎర్రినాయుడు(40) కుటుబంతో సహా కోటవురట్ల మండలం లింగాపురం జంక్షన్‌లో నివాసం ఉంటున్నాడు. ఆయన భార్య కె.వెంకటాపురం జిల్లా పరిషత్ హైస్కూల్‌ల్లో తెలుగు ఉపాధ్యాయురాలిగా పని చేస్తుండగా, నాయుడు నర్సీపట్నం ఏపి రెసిడెన్సి స్కూల్ కాంట్రాక్ట్ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నారు. ఉదయం ఇంటి నుంచి వాకింగ్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా వెనుక నుంచి అతి వేగంగా బైక్‌పై వస్తున్న వ్యక్తి నాయుడిని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నాయుడుని నర్సీపట్నం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## జోన్ 1 లో అఖిలపక్షం



మధురవాడ : మహా విశాఖ జోన్ 1 పరిధిలోని వార్డుల్లో జరిగిన చేర్పులు మార్పులు పై జోనల్ కమిషనర్ బి.రాము ఆధ్వర్యంలో శుక్రవారం జోనల్ కార్యాలయంలో అఖిలపక్షం ఏర్పాటు చేసారు. రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వార్డులను పునర్విభజన చెయ్యగా ఆయా ప్రాంతాలల్లో వున్నా పోలింగ్ స్టేషన్లో చేర్పులు మార్పులు పై నేతల అభిప్రాయం కొరకు వైసీపీ, టీడీపీ, భాజపా, జనసేన, సిపిఐ, సిపిఎం, పారిలా నేతలతో సమావేశం ఏర్పాటు చేసారు, ఆయా ఆయా ప్రాంతాలల్లో నున్న సమస్యలను రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు, నేతల పిరియాదులను పరిశీలించి చేర్పులు మార్పులపై ద్రుష్టి సారించనున్నట్లు అధికారులు తెలిపారు, ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆయా గ్రామాల్లోనే పోలింగ్ బూతులును ఏర్పాటు చెయ్యాలని ఆలా చెయ్యడంవలన ఓటర్ల సంఖ్య పెరుగుతుందని అభిప్రాయపడ్డారు, కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు పి.గోవిందా రావు, కే విద్య సాగర్ రావు, కే. మనోజ్ కుమార్, జోన్ 1 ఏసీపీ హరిదాసు, ఆర్ ఓ అప్పలనాయుడు, వైసీపీ 4 , 5 ,6 వార్డ్ అధ్యక్షులు బొట్టా అప్పలరాజు, పోతిన శ్రీనివాసరావు, వాండ్రాసి రవికుమార్, లొడగల రామ్మోహన్ రావు, గుడ్ల పోల్ రెడ్డి, గుడ్ల లక్ష్మణ్ రెడ్డి, ఉప్పులూరి గోపి, సంజీవ్ యాదవ్, వైసీపీ 4 , 5 ,వార్డ్ మహిళా అధ్యక్షరాలు కొండపల్లి వరలక్ష్మి, ముదుండి రాజేశ్వరి, టీడీపీ నుంచి పిళ్ళా వెంకట రావు, కాలివేరపు బుజ్జి, లొడగల జానకిరామ్, గొల్లంగి ఆనందబాబు, జనసేన నుంచి సంతోష్ బరాటం పలువురు నాయకులూ పాల్గొన్నారు.

## అప్పలనాయుడు కుటుంబానికి వైఎస్‌ఆర్ బీమా చేయూత



దేవరాపల్లి : మండల కేంద్రంలోని గొంప అప్పలనాయుడు ప్రమాదవశాత్తు మరణించడంతో మృతుడి భార్య విజయ కు మండల వైయస్‌ఆర్ సీపీ నాయకులు మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, వైఎస్సార్ భీమా తక్షణ సహాయం కింద శుక్రవారం ఆ కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కిలపర్తి, ఆపదలో నేనున్నాను అంటూ వైయస్సార్ భీమా సాయంతో ఆ కుటుంబానికి నేనున్నాను అంటూ మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ బీమా ఆ కుటుంబాలు ఆపద్బాంధవుడు మన ముఖ్యమంత్రి అని తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన అప్పలనాయుడు కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు వైయస్సార్ భీమా పేట అందించడం జరుగుతుందని, మిగిలిన సొమ్ము, భార్య విజయ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాశీపురం వైయస్సార్ సిపి నాయకులు బండారు దేముడునాయుడు, దేవరాపల్లి విఆర్ఓ నాగేశ్వరరావు, వేస్తా రమేష్ , సిసి శ్రీనివాస్, ఆరోగ్య మిత్ర వెంకట లక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికి ఇళ్ల స్థలాలు

### నర్సీపట్నం ఆర్డీవో శివజ్యోతి



నాతవరంః అర్హులైన వారందరికి ఉగాదికి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని నర్సీపట్నం ఆర్డీవో కె.లక్ష్మీశివజ్యోతి తెలిపారు. శుక్రవారం ఆమె నాతవరం తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో ఇళ్ల స్థలాల విషయమై సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నర్సీపట్నం డివిజన్‌లో ఇళ్ల స్థలాల కోసం 18 వేల మంది లబ్ధిదారులను గుర్తించామన్నారు. లబ్ధిదారులకు 450 ఎకరాల భూమి అవసరం కాగా ఇప్పటి వరకు 320 ఎకరాలను కేటాయించామని ఆమె తెలిపారు. మిగిలిన 130 ఎకరాల భూమి గుర్తింపులో రెవెన్యూ అధికారులు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నారన్నారు. నాతవరం మండలంలో మొత్తం 2280 మంది లబ్ధిదారులకు 57 ఎకరాలు అవసరం కాగా 36 ఎకరాలను గుర్తించడం జరిగిందన్నారు. మిగిలిన స్థలాలను గుర్తించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నిరుపేదల ఇళ్ల స్థలాలు అందజేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ శ్రీనివాసరావు, ఆర్‌ఐలు చిన్నబ్బాయి, నారాయణరావు, ఎన్‌ఆర్‌ఇజిఎస్ ఏపిఒ శ్రీనివాస్, వీఆర్వోలు పాల్గొన్నారు.

## ఘనంగా అడవిరాజులబాబు పండుగ



గొలుగొండః గొలుగొండ మండలం కేడిపేట అల్లూరి పార్కు వద్ద గల అడవిరాజులబాబుల గుడిలో శుక్రవారం పండుగను భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఆలయ ధర్మకర్త కొమ్మనాపల్లి రామారావు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. స్వామివారిని దర్శించుకు నేందుకు భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ ప్రాంతం కిటకిటలాడింది. భక్తులకు ఎటువంటి సౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకున్నారు.

## డయల్ యువర్ యూనివర్సిటీ నిర్వహణ

### విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో సమాధానమిచ్చిన అధికారులు



ఆంధ్ర విశ్వకళాపరిషత్ః ఆంధ్ర విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు వర్సిటీ అధికారులు విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో సమాధాన మిచ్చారు. దూరవిద్య సంచాలకులు ఆచార్య పి.హరి ప్రకాష్, పరీక్షల విభాగం డీన్‌లు ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, రవీంద్రబాబు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.వి సుధాకర్ బాబు, ప్రవేశాల సంచాలకులు ఆచార్య నాయుడు, ఏఆర్ ఉండ్రు సుజాత కుమారి తదితరులు పాల్గొన్నారు. ఫోన్ ద్వారా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు, సందేహాలకు అధికారులు సమాధానమిచ్చారు.

## సిఏఏ, ఎన్‌ఆర్‌సి బిల్లుకు మేం వ్యతిరేకం



గాజువాక: మతప్రాతిపదికన కేంద్రం ప్రవేశ పెట్టిన సిఏఏ, ఎన్‌ఆర్‌సి బిల్లును పారిశ్రామిక ప్రాంత ముస్లింలు, క్రిస్టియన్లు వ్యతిరేకించారు. గాజువాక బిసి రోడ్ ఈద్గా ప్రాంగణమున శుక్ర వారం మధ్యాహ్నం నమాజ్ అనంతరం మైనారిటీస్ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఏ క్యు జె ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో సిఏఏ, ఎన్‌ఆర్‌సికు వ్యతిరేకంగా భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరై బిల్లును వ్యతిరేకించారు. పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న మసీద్ మత పెద్దలు, క్రైస్తవ మత పెద్దలు, ప్రాంతీయ రాజకీయ పార్టీ నేతలు, దళిత సంఘం నాయకుల సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ముస్లిం, క్రిస్టియన్‌లకు వ్యతిరేకంగా కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా తమ పార్టీ వ్యతిరేకిస్తుంది అని అన్నారు. గాజువాక నియోజకవర్గంలో ఉన్న ముస్లిం సోదరులకు తనకు ఎప్పటినుండో మంచి సంబంధాలు ఉన్నాయని, అలాగే వైఎస్సార్సీపీకి ముస్లింలు మరియు మైనారిటీలు వెన్నెముకని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మైనారిటీలకు ఎప్పుడు పార్టీలో పెద్దపీట వేశారని, ముస్లిం సోదరులకు ఎప్పుడూ ఏ చిన్న కష్టం వచ్చినా రాష్ట్ర వ్యాప్తంగా జగన్, నియోజకవర్గంలో తాను కూడా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు స్టాలిన్, సిపిఎం రాంబాబు , టిడిపి నుండి మాజీ కార్పొరేటర్లు ప్రసాదు శీను, గంధం శీను మరియు భీమ్సేన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కె.కె.రాజు ఆధ్వర్యంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ



అక్కయ్యపాలెం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ప్రతిపాదించబడిన పరిపాలన వికేంద్రీకరణ విధానాలను వ్యతిరేకంగా చంద్రబాబు నాయుడు వ్యవహరించిన ధోరణికి, ప్రసంగాలకు, విధానాలకు వ్యతిరేకంగా, తెలుగుదేశం పార్టీ విధానాలను ఖండిస్తూ లిప్రభుత్వ ప్రతిపాదనలను స్వాగతిస్తూ ప్రభుత్వానికి సంఘీభావం తెలుపుతూలి విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం మహారాణి పార్లర్ నుండి నేషనల్ హైవే సాయి బాబా గుడి వరకు కొవ్వొత్తుల ర్యాలీ జరిగింది.ఈ కార్యక్రమంలో వేమూరి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ మెరుగు నాగార్జున రాష్ట్ర,పార్లమెంట్,సిటీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల ఏరివేతకు ప్రభుత్వం చర్యలు

మాకవరపాలెంః గ్రామాల్లో రేషన్ కార్డుల ఏరివేతకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. మండలంలోని 25 పంచాయతీల పరిధిలో తెల్లకార్డుల అనర్హుల జాబితా ఇప్పటికే సిద్ధమైనట్టు చెప్పుకుంటున్నారు. దీంతో ఎవరికి వారు ఎక్కడ కార్డులు కోల్పోతామోనని ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో కరెంట్ ఎక్కువగా వినియోగించారని, నాలుగు చక్రాల వాహనం కలిగి ఉన్నారని, భూమి అధికంగా ఉందని ప్రభుత్వ పెన్షన్ పొందుతున్నారని ఇన్‌కమ్‌టాక్స్ చెల్లిస్తున్నారని ఇలా పలు రకాల కారణాలతో సుమారు 3వేల వరకు రేషన్ కార్డులు అనర్హుల జాబితాలో చేరానరి చెప్పుకుంటున్నారు. దీంతో ఎక్కడ చూసినా ఇదే చర్చ జరుగుతుంది. కొత్తగా కార్డులు మంజూరు చేయడం మాని, ఉన్నవి తొలగింపునకు యోచిస్తుండటం తగదని వాపోతున్నారు.

గ్రామాల్లో అనర్హుల కార్డుదారుల జాబితాలో వారి పేర్లు పరిశీలించుకొని అధికారుల వద్దకు పరుగులు తీస్తున్నారు. తమకు సంబంధం లేని కరెంట్ మీటర్లతో, భూమి లేని వారికి భూమి ఉన్నట్టు నమోదు కావడంతో తాము అనర్హుల రేషన్‌కార్డుల జాబితాలో చేరామంటూ పలువురు వాపోతున్నారు. తెల్లకార్డు పోతే తాము ఇయ్యం, సరుకులు పిల్లలకు విద్య, వైద్యంలో రాయితీలన్ని కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరెంట్ అధికంగా వినియోగించారనే కారణం ఉన్న కార్డుదారులు స్థానికంగా కరెంట్ ఏఈ అందుబాటులో లేని సమయాల్లో నర్సీపట్నం డిఈ కార్యాలయంలో వారి మీటరుకు చెందిన రీడింగ్ కంప్యూటర్ ప్రింట్ తీసుకొని ఏఈతో సంతకం చేయించుకొని సచివాలయాల్లో అందజేస్తున్నారు. మండలంలో మొత్తం 19వేల రేషన్ కార్డులు ఉండగా, వాటిలో 3వేల వరకు అనర్హుల జాబితాలో చేరాయని సమాచారం. ఇదిలా ఉంటే దీనిపై తహశీల్దార్ రాణిఅమ్మాజి మాట్లాడుతూ తెల్లకార్డులు పోతాయని లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుతం ప్రాథమిక జాబితా మాత్రమేనని, అర్హులు తగిన ఆధారాలు సచివాలయాల్లో అందజేయాలని సూచించారు.

## ఫ్రెండ్స్ వనిత వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం



మధురవాడః మహా విశాఖ నాలుగో వార్డు పరిధి పీఎం పాలెం తులసి నగర్ వాకర్స్ క్లబ్‌లో వనిత వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న లవ్ ఎన్ కేర్ మినిస్ట్రీస్ అధినేత పి. ఏసుపాదం కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా వనిత వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులు ఎన్నో సేవ కార్యక్రమాలు అందిస్తున్నారని, ఈ ప్రాంతంలో అన్ని విషయాల్లో ముందుండి చేస్తున్న సేవలు ఎనలేనివి అని కొనియాడారు, మరో అతిథి దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీ పడుతూ ముందున్నారని, ఇప్పటికే మెడికల్ క్యాంపులు, నేత్ర శిబిరాలు, చలివేంద్రాలు, మహిళా దినోత్సవం నాడు ప్రముఖులకు సన్మానాలు లాంటివి చేయడం ఎందరికో ఆదర్శం అన్నారు. అనంతరం 101 గవర్నర్ అర్జునుడు ఆధ్వర్యంలో అధ్యక్షురాలుగా జి విజయలక్ష్మి, కార్యదర్శిగా డి.రాజేశ్వరి మరియు ఇతర సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా హాజరైన పలువురు ప్రముఖులను నూతన కార్యవర్గం శాలువా పుష్పగుచ్చాలుతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వాకర్స్ క్లబ్ సెక్రటరీ జనరల్ ఐజాక్, డిప్యూటీ గవర్నర్ దాసరి శ్రీనివాస్, మాజీ గవర్నర్ జి రోసి రెడ్డి, వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ప్రొమోద్ చక్రవర్తి, ఎలక్ట్ గవర్నర్ లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎ.ఎ, యన్.ఆర్,పి, యన్.పి.ఆర్‌లను రద్దు చేయాలి

శుక్రవారం మధ్యాహ్నం 2 గం.ల నుండి 3గం.ల వరకు మస్జిద్-ఎ-అక్సా, మస్జిద్-ఎ-హుదా మరియు మస్జిద్-ఎ-మహమ్మదీయ, న్యూకోలనీ ఆధ్వర్యంలో సి.ఎ.ఎ, యన్.ఆర్,పి, యన్.పి. ఆర్ లను రద్దు చేయాలని శాంతి ర్యాలీ నిర్వహించుచున్నాము. భారత రాజ్యాంగము కల్పించిన



14,15 హక్కులు అందరికీ సమానముగా కల్పించబడినవి కొన్ని రాజకీయ ప్రయోజనాల లబ్ధికై, ఐకమత్యముతో భారత వాసులంతా కుల మత బేదాలు లేకుండా అందరూ భారతమాత బిడ్డలుగా జీవిస్తున్నారు.వారి మనోభావాలను కించపరిచి వారి రాజ్యాంగ హక్కులను కాలరాసి, మత ప్రాతిపదికగా, రాజ్యాంగ విరుద్ధముగా తీసుకోస్తున్న కొత్త కొత్త చట్టాలను భారతవాని పౌరులు ఈ విధానాన్ని నిరసిస్తు భారత రాజ్యాంగ పరిరక్షణకై భారతమాత బిడ్డలను వేరు చేయవద్దని, నూతనంగా రాజకీయ ప్రయోజనాలకై తెరపై తీసుకొస్తున్న సి.ఎ.ఎ, యన్.ఆర్,పి, యన్.పి.ఆర్ లను రద్దు చేయాలని, భారత పౌరులందరూ ఒక్కటేనని, మన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలని కోరుతూ హిందు,ముస్లిం, క్రైస్తవ, సిక్కు, యస్.టి. యస్.సి వెనుకబడిన తరగతులు మా యావన్మంది విశాఖ ప్రజలు నిరసన తెలుపుతూ శాంతి యాత్రను తేది : 07-02-2020 శుక్రవారం మధ్యాహ్నం 2 గం.ల నుండి 3గం.ల వరకు మస్జిద్-ఎ-అక్సా నుండి శ్రీ ఎన్.టి.రామారావు విగ్రహము (న్యూకోలనీ జంక్షన్) వరకు భారత రాజ్యాంగ పరిరక్షణకై భారత పౌరులమైన మేము నిరసన శాంతి యాత్రను నిర్వహిస్తున్నాము. ఇందులో మస్జిద్-ఎ-అక్సా, మస్జిద్-ఎ-హుదా మరియు మస్జిద్-ఎ-మహమ్మదీయ, యూత్ అసోసియేషన్స్, న్యూకోలనీ ప్రజలందరు పాల్గొనుదురు.

# చంద్రంపాలెం పాఠశాలని పరిశీలించిన డి ఈ ఓ



మధురవాడ : చంద్రపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి బి .లింగేశ్వర రెడ్డి విద్యసమీక్ష సమావేశం నిర్వహించారు. రానున్న పదోవ తరగతి పరీక్షల్లో శత శాతం సాదించేందుకు కావలసిన సలహాలు సూచనలు ఇచ్చారు, రాష్ట్రంలోనే అధిక విద్యార్థుల కలిగిన పాఠశాలగా గుర్తింపు పొందిన నేపథ్యంలో రానున్న పదోవ తరగతి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని సూచించారు, పాఠశాలలో విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలిగి విద్యపై విద్యపై ఉపాధ్యాయులు సూచనలను పరిగణంలోకి తీసుకొని ఉత్తమఫలితాలు పొందాలని తెలిపారు, అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు అమ్మఒడి నుండి స్వచ్ఛందంగా పాఠశాల తల్లిదండ్రుల కమిటీ సభ్యుడు కిల్లాన పోలినాయుడు మాస్టర్ పారిశుద్ధ్యం నిమిత్తం 5116 రూపాయిలు విరాళ చెక్కును అందించారు. పాఠశాల మౌలిక సదుపాయాల అదనపు క్లాస్ రాములు, పాఠశాల గ్రౌండ్ ను అభివృద్ధి పరచుట, అదనపు పి.ఇ.టి. లను ఏర్పాటు చేయుట, పాఠశాలలో పారిశుధ్య నిర్వహణకు సిబ్బంది ఏర్పాటు చేయించుట, నాన్ టీచింగ్ స్టాపు ఏర్పాటు చేయుట మొదలగు సమస్యల పై వినతి పత్రం అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. రాజబాబు, ఏ. జయప్రద, కమిటీ చైర్మన్ ఎం శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు పిల్లా. సూరిబాబు, సభ్యులు ఈయ్యపు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ట్రంప్ విధానాలకు నిరసన

రెండవ ప్రపంచయుద్ధంలో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణ కోరుకున్న శ్వేతజాతి మధ్యతరగతివర్గం పిల్లలు కూడా ఉద్వేగంతో యుద్ధానికి వెళ్ళారు. కానీ అక్కడి పరిస్థితులు చూసిన తరువాత వారి అభిప్రాయం మారింది. క్రమంగా యుద్ధం పట్ల వ్యతిరేకత అన్ని వర్గాలలో పెరుగుతూ పోయింది. ప్రభుత్వం మాత్రం అబద్ధాల మీద అబద్ధాలు వల్లిస్తూ ఏండ్ల కొద్ది యుద్ధాన్ని పొడిగిస్తూ పోయి అభాసుపాలయింది. ఇప్పుడు కూడా ట్రంప్ విధానాల పట్ల అటువంటి వ్యతిరేకత ప్రబలే అవకాశాలు కనిపిస్తున్నాయి. అమెరికా ఎగువసభ సెనేట్‌లో రిపబ్లికన్ పార్టీకి ఉన్న బలం మూలంగా అధ్యక్షుడు ట్రంప్ ఊహించినట్టుగానే అభిశంసనను విజయవంతంగా ఎదుర్కొని బయటపడ్డారు. ప్రతినిధుల సభ లో మెజారిటీ ఉన్న డెమొక్రాటిక్‌పార్టీ సభ్యులు ట్రంప్‌ను కొద్దికాలం పాటు ఇరకాటంలో పెట్టాల ని భావించారే తప్ప, ఆయనను పదవీచ్యుతుడిని చేయడం అంత సులభం కాదని వారికీ తెలుసు. ప్రతినిధుల సభకు నేరారోపణ చేసే అవకాశం మాత్రమే ఉన్నది. విచారణ జరిపి తీర్పు ఇవ్వవలసిన సెనేట్‌లో రిపబ్లికన్‌పార్టీకి స్వల్ప మెజారిటీ ఉన్నది. పైగా అధ్యక్షుడిని తొలిగించాలంటే మూడింట రెండు వంతుల మంది సభ్యుల మద్దతు అవసరం. ఈ లెక్కన దాదాపు ఇరువైమంది రిపబ్లికన్‌పార్టీకి చెందిన సభ్యులు ట్రంప్‌కు వ్యతిరేకంగా మారితే తప్ప ఫలితం ఉండదు. అది జరుగదనేదీ తెలిసిందే. సెనేట్‌లోని రిపబ్లికన్‌లు ఎంత కఠినంగా వ్యవహరించారంటే ట్రంప్‌కు వ్యతిరేకంగా కనీసం సాక్షులను కూడా అనుమతించలేదు. నిజానికి ట్రంప్‌నకు వ్యతిరేకంగా సాక్ష్యాలు బలంగా ఉన్నాయి. సెనేట్ తీర్పు ఏ విధంగా ఉన్నా, సాక్షులు నోరు విప్పితే ఆ ప్రభావం అమెరి కా రాజకీయాలపై పడేదేమో. కానీ ఆ అవకాశం రిపబ్లికన్‌లు ఇవ్వలేదు. ట్రంప్ తీవ్రమైన ఆరోపణలను ఎదుర్కొనడం ఇది మొదటిసారి కాదు. మొదటిసారి ఎన్నికల గోదాలో దిగినప్పుడే వివాదాస్పదుడయ్యారు. ఒక దశలో రిపబ్లికన్‌పార్టీ అభిమానులు కూడా ట్రంప్‌ను వదిలేసి ప్రత్యామ్నాయ మార్గం వెదుకుదామని ఆలోచించవలసి వచ్చింది. ఆశ్చర్యకరమైనరీతిలో ఎన్నికలలో గెలిచిన తరువాత కూడా ఆయనపై వచ్చిన ఆరోపణలు సాధారణమైనవి కావు. ఇప్పుడు మళ్లా రెండవ పర్యాయం ఎన్నికలను ఎదుర్కొంటున్న దశలోనూ వచ్చిన ఆరోపణలు తీవ్రమైనవే. ట్రంప్ పదవీచ్యుతి గండం నుంచి బయటపడి ఉండవచ్చు. కానీ అసలు పరీక్ష వచ్చే నవంబర్‌లో జరిగే అధ్యక్ష ఎన్నికలు. ప్రత్యర్థులు అభిశంసనకు పూనుకున్నది కూడా ఆయనను తొలిగించగలమని భావించి కాదు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆయనలోని అసలు మనిషిని బయటపెట్టాలని భావించారు. ట్రంప్ నైతికత మొదటి నుంచి ప్రశ్నార్థకమే. ఫక్తు వ్యాపారి అయిన ట్రంప్ విలువలకు కట్టుబడి ఉండే వ్యక్తిగా ఎప్పుడూ కనిపించడు. ఆయనకు మహిళల పట్ల ఎంత చులకన భావం ఉందో ఎన్నికల ముందు బయటపడిన సంభాషణల్లో వెల్లడైంది. ఎన్నికల ప్రచారం సందర్భంగా రష్యాతో కుమ్మక్కయ్యారనే ఆరోపణ కూడా తీవ్రమైనదే. దీని పై దర్యాప్తు కూడా సాగింది. ఈ దర్యాప్తులో ఆయన విముక్తి కాలేదు. కానీ అధ్యక్ష పదవిలో ఉన్న వ్యక్తిపై విచారణ జరుపకూడదని నిలిపివేశారు. ఈ అరోపణ ఆయన దేశాధ్యక్ష పదవిలో ఉండటానికి అర్హుడా అనే సందేహానికి తావిచ్చింది. ఇప్పుడు ఉక్రేన్ విషయంలోనూ ఆయన వ్యవహరించిన తీరు అధికారాన్ని దుర్వినియోగం చేయడమే. వచ్చే ఎన్నికలలో డెమొక్రాటిక్ పార్టీ తరపున తనకు ప్రత్యర్థిగా నిలబడుతారని భావిస్తున్న వ్యక్తిపై బురద జల్లడం కోసం ఉక్రేన్ అధ్యక్షుడితో మంతనాలు జరుపడం సాధారణ విషయం కాదు. ఆ దేశానికి ఇవ్వవలసిన ఆర్థిక సహాయాన్ని తొక్కిపెట్టి తమ ప్రత్యర్థిపై దర్యాప్తు జరిపితేనే నిధులు విడుదల చేస్తానని చెప్పడాన్ని ప్రజలు అంగీకరించరు. అందుకే సెనేట్ విచారణ సందర్భంగా సాక్షులను పిలువకుండా రిపబ్లికన్‌పార్టీ అడ్డుకున్నది. ఈ విచారణ సందర్భంగా ట్రంప్‌నకు తమ పార్టీలో తిరుగులేని విధేయత ఉన్నదనేది స్పష్టమైంది. అయితే ట్రంప్‌పై వచ్చిన ఆరోపణలను ప్రజలు నమ్ముతున్నారా అనేది అంతకన్నా ప్రాముఖ్యం గల అంశం. తాజా సర్వే ప్రకారం- అమెరికా ప్రజల్లో సగం మంది ట్రంప్‌ను పదవీచ్యుతుడిని చేయాలని కోరుకుంటున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఇంకా తొమ్మిది నెలలకు నవంబర్‌లో జరుగుతాయి. అధ్యక్షుడు ట్రంప్‌కే కాదు, అమెరికా ప్రజాస్వామ్యానికే ఇది అగ్ని పరీక్ష. ట్రంప్ అభిశంసన సాగుతున్న సందర్భంగా అమెరికా సమాజమంతా రెండు వర్గాలుగా చీలిపోయింది. వియెత్నాం యుద్ధం తరువాత సమాజం ఇంతగా చీలిపోవడాన్ని ఇప్పుడే చూస్తున్నాం. వియెత్నాంలో అమెరికా తలదూర్చి యుద్ధం చేయడం పట్ల తీవ్ర వ్యతిరేకత పెల్లుబుకింది. యుద్ధాన్ని సమర్థించినవారిలో జాత్యహంకారులు మాత్రమే కాదు. రెండవ ప్రపంచయుద్ధంలో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణ కోరుకున్న శ్వేతజాతి మధ్యతరగతివర్గం పిల్లలు కూడా ఉద్వేగంతో యుద్ధానికి వెళ్ళారు.

# జర్నలిస్టులు నిరంతర శ్రామికులు

### జర్నలిస్టుల రాష్ట్ర డైరీని ఆవిష్కరించిన కలెక్టర్ వినయ్‌చంద్



విశాఖపట్నం: జిల్లాలో జర్నలిస్టుల సహకారంతో ఆశించిన మేరకు అభివృద్ధి సాదించగలుగుతున్నామని, వారు నిరంతర శ్రామికులు అని, త్వరలో పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ వాడరేవుల వినయ్ చంద్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్-2020 డైరీని కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వినయ్ చంద్ మాట్లాడుతూ జర్నలిస్టుల సహకారంతోనే జిల్లాలో ఆశించిన మేర అభివృద్ధి పనులు జోరుగా జరుగుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల కృషి ప్రశంసనీయమన్నారు.

జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీను బాబు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ మహా విశాఖ నగరశాఖ అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్‌లు మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలని చాలా కాలంగా ప్రభుత్వాన్ని తాము కోరుతున్నామన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్‌లు మంజూరు, పెన్షన్ విధానం అమలుకు ఫెడరేషన్ పూర్తి స్థాయిలో ప్రయత్నాలు చేస్తోందన్నారు. జర్నలిస్టుల సంక్షేమమే తమ యూనియన్ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ మహా విశాఖ నగర శాఖ నేతలు గంట్ల శ్రీనుబాబు, పి.నారాయణ్, ఎస్.అనురాధ, బండారు శివప్రసాద్, జి.శ్రీనివాసరావు విజయ్, రామకృష్ణ, కాంతారావు, కృష్ణమూర్తి నాయుడు, నగేష్ బాబు, గొడబ రాంబాబు, ఖలీల్, కృష్ణవేణి, శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

# కరోనాపై అప్రమత్తంగా ఉన్నాం





శ్రీకాకుళం: కరోనా వైరస్ పట్ల అప్రమత్తంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ జె నివాస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పి.హెచ్.సి), సామాజిక ఆసుపత్రులు(సి.హెచ్.సీలు)లను అప్రమత్తం చేసామని చెప్పారు. కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం గొంతులో తడి ఆరిపోవడం వలన వైరస్ త్వరగా సోకే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. గొంతు తడి ఆరిపోకుండా నీరు తీసుకోవాలని సూచించారు. వైరస్ సోకుటకు కరచాలనం, దగ్గు, తుమ్ము వంటివి కారణాలు అవుతున్నాయని పేర్కొంటూ కరచాలనం మానుకోవాలని, దగ్గు, తుమ్ము వచ్చినపుడు చేతి రుమాలు అడ్డుపెట్టుకోవాలని పేర్కొన్నారు. వైరస్ సోకిన వారికి తీవ్ర జ్వరం, శ్వాస తీసుకోవడం కష్టంగా ఉండటం ఉంటుందని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎటువంటి కరోనా వైరస్ లక్షణాలు కనిపించలేదని అన్నారు. చైనా నుండి ఎవరైనా వచ్చినట్లు ఇప్పటి వరకు ఎటువంటి సమాచారం అందలేదని ఒక ప్రశ్నకు స్పందిస్తూ తెలిపారు.

కరోనా వైరస్ పట్ల జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉందని ఆయన స్పష్టం చేసారు.

# ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాలను పరిశీలించిన మల్లికార్జున రెడ్డి

దేవరాపల్లి : మండల కేంద్రం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల ఆంగ్లభాష శిక్షణ కార్యక్రమాలను జిల్లా ఎడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ సమగ్ర శిక్ష అభియాన్ బి. మల్లికార్జున్ రెడ్డి, ఈ శిక్షణ కార్యక్రమాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మెరుగైన టువంటి ఆంగ్లభాషను అందించేందుకు, ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు చెప్పే ఉపాధ్యాయులకు ఆంగ్ల భాష శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని, రెండవ దశ శిక్షణ కార్యక్రమాలు 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరుగుతాయని, తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాలను చక్కగా ఉపయోగించుకొని తమ తమ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన ఆంగ్లభాషా విద్యను బోధించాలని తెలిపారు.

అనంతరం బేతపూడి కస్తూరిబా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. రానున్న పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన పదికి పది మార్కులు సాధించాలని ఆయన విద్యార్థులకు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సి.హెచ్ రవీంద్ర బాబు, దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. చంద్రశేఖర్, కేజీబీవీ ఎస్ ఓ ఎం. విజయ పాల్గొన్నారు.

## సమకవి సమయం

# తెలుగు భాష

ప్రేమ చూపు మాటలతో తెలుగు భాష  
తెనుగు పదాలల్లికతో చనువులాట  
తేట తెలుగు కదలికలు నదములుగ  
తెలుగువారి నోట పదములు బాగ.  
ప్రతి యింట వారు ఆరాధన తెలుగు తల్లిని  
ప్రతి ఊరువారు భాషించే తెలుగు భాషని  
రాత - మాట- పాటలు తెలుగు కళలుగ  
తోరణాలు తోవలు - తెలుగు ముంగిట.  
శ్రీ కృష్ణ దేవరాయ తెలుగు సేవ  
మొల్లరాతలో తెలుగు మధురం  
భావకవిత స్వరాలు దేవులపల్లి  
తెలుగుపాట తీపిదనం సి.నా.రె.  
కూడికతో అక్షరాలు కుమ్మరించి  
కలంపట్టి చేతితో అక్షరపట్టి  
రాతిని మలిచి ప్రాణం పోసే  
అమరశిల్పి జక్కన చార్య.  
అచ్చ తెలుగు రూపకాలు  
రంగుల తైలం  
కుంచునుండి జారాడె బొమ్మల రూపం

రచన: మజ్జి శ్యామసుందరరావు

# పంచాంగం

| మాసం : మాఘ; తిథి : త్రయోదశి సా.4.38; పునర్వసు రా.10.46; ఉ.వ.10.56ల 12.31; తె.వ.6.30ల | శనివారం 08-02-2020 |
|---|---|

a మేషం : ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది.

# భాష్యం స్కూలు ప్రిన్సిపల్ పై కేసు నమోదు



అనకాపల్లి : విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టాలనే నెపంతో 10వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యా ర్థులను భాష్యం స్కూల్ హెచ్‌ఎం. కె.శేషగిరిరావు అతి దారుణంగా కొట్టవద్దు అని వేడుకుంటున్నా కనికరం లేకుండా బెత్తంతో చితకబాదిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడం, గురువారం జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి పాఠశాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులు, హెచ్‌ఎం, తల్లిదండ్రులను విచారించి హెచ్‌ఎంను సస్పెండ్ చేయాలని భాష్యం యాజమాన్యానికి సిఫార్సు చేయడం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో స్పందించిన యాజమాన్యం హెచ్‌ఎంను విధులను నుండి తొలగిస్తున్నట్లు విద్యాశాఖకు శుక్రవారం లేఖ రాసినట్లు ఎంఈఓ దివాకర్ తెలిపారు. అలాగే విద్యాశాఖాధికార్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రిన్సిపల్‌పై కేసు నమోదు చేసినట్లు సిఐ ఎల్.భాస్కర్‌రావు తెలిపారు.

# ఆర్డీవోను అడ్డుకున్న పాపయ్యపాలెం గ్రామస్థులు



అనకాపల్లి : మండలంలోని పాపయ్యపాలెం గ్రామస్థులు అనకాపల్లి ఆర్డీవో జక్కుల సీతారామ్‌ను అడ్డుకున్నారు. భూసేకరణ విషయమై శుక్రవారం ఏర్పాటు చేసిన గ్రామసభలో పాల్గొనేందుకు వచ్చిన ఆయనను తహశీల్దార్‌ను అడ్డుకుని భూసేకరణ ఆపాలని డిమాండ్ చేసారు. ఎన్నో ఏళ్లుగా సాగుచేసుకుంటున్న భూములను ఎలా తీసుకుంటారని, నిలదీసారు. ఎటువంటి పరిస్తితుల్లో భూములు ఇచ్చేది లేదన్నారు. పెద్ద ఎత్తున మహిళలు యువకులు ఆందోళనలో పాల్గొన్నారు. చివరికి చేసేది లేక అదికారులు వెనుతిరిగారు. అదేవిదంగా మండలంలో కూండ్రం గ్రామంలో శుక్రవారం ప్రజలు ఆందోళన చేపట్టారు. మెట్టపై ఇండ్లు నిర్మాణం చేస్తే సహించేది లేదని, గ్రామస్తులు అధికారులకు స్పష్టం చేసారు. మెట్టపై ఉన్న భూమిలో ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ పేరుతో లే అవుట్‌ల్ ఏర్పాటు చేయడం తగదని అధికారులు స్పష్టం చేశారు.దీంతో ప్రొక్లైనర్‌తో ఉంచిన అధికారులు అవాక్కు అయ్యారు. పనులను అడ్డుకున్నారు. ఈ ప్రయత్నం విరమించుకోవాలని

తెలుగుదేశంపార్టీ నాయకులు పచ్చికూర రాము, స్దానిక యువకులు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని ప్రాంతాల అభివృద్ధికి వికేంద్రీకరణ అవసరం

- ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు
- దేవరాపల్లి లో కాగడాల ప్రదర్శన
- వందల సంఖ్యలో పాల్గొన్న ప్రజలు



దేవరాపల్లి : అన్ని ప్రాంతాల అభివృద్ధికి వికేంద్రీకరణ అవసరమని, అందుకు ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహనరెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు హర్షిస్తున్నారని ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు అన్నారు. మూడు రాజధానులు పై ప్రభుత్వం నిర్ణయానికి మద్దత్తుగా మండలకేంద్రం దేవరాపల్లిలో శుక్రవారం రాత్రి భారీ కాగడాల ప్రదర్శన జరిగింది. ముందుగా డా బి ఆర్. అంబేద్కర్ విగ్రహానికి బూడి, వైస్సార్సీపీ జిల్లా శిరగడం చిన అప్పలనాయుడు పూలమాలలు వేసి నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బూడి మాట్లాడుతూ ఏ ప్రాంతానికి నష్టం కలగకుండా పార్టీలకు అతీతంగా అభివృద్ధి సాధిస్తున్న ఘనత ఎకైక ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కే సాధ్యమన్నారు. హైదరాబాద్ నుంచి కట్టుబట్టలతో వచ్చిన ఏ పి ప్రజలకు చంద్రబాబు మరింత నష్టం కలిగించారన్నారు. అమరావతి ప్రాంత ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్న బాబు గత ఎన్నికల్లో ప్రజలు చెప్పిన గుణపాఠం గుర్తుంచుకోవాలన్నారు. ఈ ర్యాలీ లో అమరావతి వద్దు -విశాఖ రాజధాని ముద్దు అంటూ నినాదాలు హోరెత్తాయి. మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల వైస్సార్సీపీ నాయకులు కర్రి సత్యం, బూరె బాబురావు, అవుగడ్డ రాంమూర్తి నాయుడు, కోటిపల్లి నాయుడు, వరదపురెడ్డి లలితా నాయుడు, సింహాచలం నాయుడు, గూడెపు రాము తదితరులు పాల్గొన్నారు.

# రూ. 300 కోట్లతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

**-410 పాఠశాలలో కాంపౌండ్ వాల్ పనులు ప్రారంభం - మరో 12 కే జి బి లకు కళాశాలలు మంజూరు.**

**- సమగ్ర శిక్ష అభియాన్ ఎడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ మల్లికార్జున రెడ్డి**

దేవరాపల్లి : జిల్లాలో మూడు వందల కోట్లతో నాడు- నేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాల అభివృద్ధి పనులు జరగనున్నాయని, ఎడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ సమగ్ర శిక్ష అభియాన్ బి. మల్లికార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు వచ్చిన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 500 మంది విద్యార్థుల సంఖ్య దాటి ఉన్నత పాఠశాలకు కళాశాల మంజూరు చేయడం జరుగుతుందని, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా అడుగులు వేస్తుందని అన్నారు.

నాడు- నేడు లో 1160 పాఠశాల గాను 300 కోట్ల రూపాయలతో పాఠశాలలకు మరుగుదొడ్లు, రన్నింగ్ వాటర్ సదుపాయం, 410 పాఠశాలలో కాంపౌండ్ వాల్ పనులు ప్రారంభించామన్నారు. అలాగే రూ.588 కోట్ల రూపాయలు అమ్మ ఒడి పథకం లో ఇవ్వడం జరిగిందని, అర్హత కలిగిన అభ్యర్థులు ఇంకా రాని వారు ఎవరైనా ఉండొచ్చు స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారికి కూడా ఈ అమ్మఒడి పథకం వర్తింపు చేస్తామని అన్నారు. ఆంగ్ల భాష ప్రావీణ్యాన్ని ప్రభుత్వ పాఠశాలలో పెంపొందించేందుకు జిల్లాలో అన్ని మండలాల్లో 2405 మంది ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

జిల్లాలో 34 కేజీబీవీ లు పాఠశాలలు ఉన్నాయని ఇందులో 17 పాఠశాలలకు ఇప్పటికే కళాశాలలు మంజూరయ్యాయని, మరో 12 కళాశాలలు దేవరాపల్లి, అచ్చుతాపురం, కసింకోట, నర్సీపట్నం, అరకు వ్యాలీ, వి. మాడుగుల, మాకవరపాలెం, కోటవురట్ల, డుబ్రిగూడ, హుంకుపేట, జి.మాడుగుల, ముంచింగిపుట్టు, మండలాల్లో త్వరలో కేజీబీవీ కళాశాలలు శ్రీకారం చుడతామన్నారు.

కేజీబీవీ లకు నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా ఒక్కొక్క పాఠశాలకు 42 లక్షలు సెన్షన్ ఇవ్వడం జరిగిందని వాటితో పాఠశాల అభివృద్ధి ఇప్పటికే 11 చోట్ల కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు. ఈయన వెంట మండల విద్యాశాఖ అధికారి సి.హెచ్ రవీంద్రబాబు, దేవరపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.చంద్రశేఖర్ ఉన్నారు.

DISTANCE EDUCATION
A.U. డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లో B.A, B.Com. అడ్మిషన్లు జరుగుచున్నవి మరియు డిగ్రీ రెగ్యులర్‌లో చదివి Discontinued లేదా Fail అయిన సబ్జెక్టులను నవంబర్‌లో పూర్తి చేసుకోవచ్చు.
అడ్మిషన్లు చివరి తేది : 24-02-20
90145 48285
78423 53237

# విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా అవగాహన కార్యక్రమం

భీమునిపట్నం: స్థానిక ఎపి రెసిడెన్షియల్ పాఠశాలలో (బాలికల) విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. రాష్ట్రీయ బాల స్వస్త జిల్లాకో ఆర్డినేటర్ చంద్రశేఖర్,ఎస్.కె బేగం హెల్త్ ఎడ్యుకేటర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులకు వ్యాధినిరోధకత పెంపొందించడంలో ఐరన్,ఆల్బండజోల్ వంటి ఔషధాలు ఉపయోగపడతాయో వాటి ప్రాముఖ్యత ను గురించి వివరించారు. అంతేకాకుండా విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని, చేతులు ఏవిధంగా శుభ్రంగా ఉంచుకోవాలో తదితర అంశాలను సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై ఉదయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 450 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

రిక.నెం.144/2020/సి.స./తే. 04-02-2020 తహసిల్దార్ వారి కార్యాలయం, సీతమ్మధార

పత్రికా ప్రకటన

విశాఖపట్నం నగర కాపురస్తులు శ్రీ జి.వి. రాజేంద్ర ప్రసాద్, తండ్రి లేట్ లక్ష్మి నారాయణ, డోర్ నెం. 53-19-20/3, ఫ్లాట్ నెం. 02, చైతన్య నగర్, మద్దిలపాలెం, విశాఖపట్నం వారు ఈ క్రింది పట్టికలో తెలపిన స్థలమునకు నిరభ్యంతర ధృవీకరణ పత్రము (NOC) మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | సర్వేనెం. | విస్తీర్ణము (గజములలో) |
|---|---|---|
| మద్దిలపాలెం | 55/1A3A1 | 66.66 |

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము (NOC) మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినముల లోగా శ్రీ తహసిల్దార్, సీతమ్మధార వారికి లిఖిత పూర్వకముగా తెలియ జేయవలసినదిగా కోరడమైనది.

తహసిల్దార్
సీతమ్మధార మండలం

పాస్‌పోర్టు పోయినది

నేను, ఈ దిగువ అడ్రస్‌లో నివశిస్తూ ఉన్నాను. తే: 01-02-2020 దిన ఉదయం నా యింటి దగ్గర నుండి మర్రిపాలెం మీదుగా ఎన్ఎడి జంక్షన్‌కు నా స్కూటీ బైక్‌పై ప్రయాణిస్తూ యుండగా, నా వెహికల్‌కు తగిలించిన సర్టిఫికెట్లు కవర్ పడిపోయినది. అందులో నా ఒరిజినల్ పాస్‌పోర్టు నెం. S 5314953 ఉన్నది. కావున ఎవరికైనా నా పాస్‌పోర్టు దొరికిన యెడల దయచేసి ఈ దిగువ అడ్రస్‌నకు అందజేయగలరని కోరుతున్నాను.

DODDIGALLU DEVI PRIYA,
D/o. Doddigallu Srinivas,
D.No.38-37-54,
Bhaskar Gardens,
Marripalem,
Visakhapatnam-530018
Cell : 9949561785

మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ వారి కోర్టులో
E.P.No.36/2015
O.S.No.16/2012
కమ్మరి రావులమ్మ ...డిక్రీ హోల్డరు
మరియు
1.నొక్కు బుల్లెబ్బాయి
2.నొక్కు మేరి ...జడ్జిమెంట్ డెటార్స్

పై నెంబరు కేసులో పాస్ కాబడిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం దిగువ షెడ్యూలాస్తిని పై కోర్టు వారి ఎదుట **ది.24-02-2020వ తేదీన ఉదయం 10-30** లగాయితు వేలం వేయబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది. పాడుకొనదలచిన వారు వేలం షరతులను పైకోర్టులో గాని, డిక్రీ హోల్డరు అడ్వకేట్ వద్ద గాని తెలుసుకొనవలెను.

షెడ్యూల్

East Godavari District, Jaggampeta Mandal, Jaggampeta Sub Register, Jaggampeta Grama Panchayat, Jaggampeta Village, S.No.230, Door No.11-150-11, house and site bounded by : **East** : site of Veedhi Nagamani : **South** : Road: **West**:site of Chekka Atcha rao: **North:** site of Nokku Bullebai.
The above bounded house with usual ways, water sources, easement right etc...,

డిక్రీ హోల్డరు విలువ Rs.1,50,000/-
అమీనా విలువ Rs.3,00,000/-

తాండ్రోతు నూకరాజు,B.com, B.L
Advocate,
Jaggampeta,
Cell No: 98484 28172

# పెద్దాపురం సిఐగా జయకుమార్



పెద్దాపురం : పెద్దాపురం సబ్ ఇన్‌స్పెక్టర్‌గా కీర్తి నాగ వెంకట జయకుమార్ ఈనెల 3వతేదీన పదవీ బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. గతంలో కృష్ణాజిల్లా జగ్గయ్యపేట, కైకలూరు, హనుమాన్ జంక్షన్‌లలో సర్కిల్ ఇన్‌స్పెక్టరుగా విధులు నిర్వహించి, ప్రప్రధమంగా తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురం పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. విధులలో చేరిన వెంటనే జిల్లాలో గల అంతర్వేది తీర్థం కార్యక్రమానికి డ్యూటీ నిమిత్తం వెళ్ళడం జరిగినదని సిఐ కుమార్ తెలిపారు. పట్టణంలో శాంతి భద్రతలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగునని కుమార్ తెలిపారు.

# పన్ను వసూళ్ళలో ప్రధమస్థానంలో పెద్దాపురం



పెద్దాపురం : పెద్దాపురం మున్సిపాలిటీ జిల్లాలో పన్నుల వసూళ్ళలో ప్రధమస్థానంలో వుందని మున్సిపల్ కమిషనర్ శేఖర్ తెలిపారు. పట్టణంలో 11,764లు ఎస్సెస్‌మెంట్లుకుగాను రూ.2 కోట్ల53 లక్షలు డిమాండ్ ఉండగా 2020 జనవరి 31 నాటికి రూ.1 కోటి 92 లక్షల పన్నులు వసూలు చేసినట్లు కమిషనర్ తెలిపారు. మిగిలిన రూ.61 లక్షల పన్నులను మార్చి నెలాఖరు నాటికి వసూలు చేయడం జరుగునని కమిషనర్ తెలిపారు. ఈ సంవత్సరం పన్నుల వసూళ్ళలో రాష్ట్రంలో పెద్దాపురం మున్సిపాలిటీ 2వ స్థానం అక్రమించగా, జిల్లాలో ప్రధమస్థానం పొందినదని కమిషనర్ శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా బిల్ కలెక్టర్లని, కార్యాలయ సిబ్బందిని, అధికారులను ఆయన అభినందించారు.

# సేవకుడికి జన్మదిన వేడుకలు



అనకాపల్లి : ప్రముఖ సంఘ సేవకుడు కొణతాల అప్పలనాయుడు జన్మదిన వేడుకలను పార్కు సెంటర్ వద్ద గల సోదర సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ మళ్ల సాంబశివరావు హాజరై అప్పలనాయుడుచే కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టిడిపి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర, మాజీ కౌన్సిలర్ డివి కృష్ణారావు, కొణతాల పూర్ణచంద్రరావు, మళ్ల రాజా, గౌరీ సేవా సంఘం అధ్యక్షులు కర్రి సన్యాశినాయుడు (ఎస్ఎల్‌జిటి) కార్యదర్శి బొడ్డేడ రాము, పాలిమేర నాయుడు, మళ్ల సూరిబాబు, పొలమరశెట్టి చందు తదితరులు అప్పలనాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

# ఇంటర్, డిగ్రీ నుండే అత్యున్నత పోటీ పరీక్షలలో విజయసాధనకు ఏమి చేయాలి అనే అంశం పై అవగాహనా సదస్సు

విశాఖపట్నం : రాష్ట్రంలో ప్రముఖ కోచింగ్ సంస్థ కలాం IAS ఇన్సిట్యూట్, రాజమండ్రి మరియ పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ అఫ్ ఇండియా, విశాఖపట్నం చాప్టర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో సివిల్స్ మరియు గ్రూప్ 1,2 పోటీ పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సు విశాఖపట్నం లో ఫిబ్రవరి 9న ఉదయం 10 గంటలకు సెక్టార్ -5, ఉక్కు క్లబ్ మీటింగ్ హాల్, స్టీల్ సిటీ టౌన్షిప్ నందు నిర్వహించబడును. మరొక సదస్సును ఫెబ్రవరి 10 వ తేది సాయంత్రం 3 గంటలకు సిటీ లైబ్రరీ, దీఎఖ కాలేజీ ఎదురుగా, ద్వారకా నగర్ నందు జరుగును. ఒక మెరిట్ టెస్ట్ కూడా నిర్వహించి అందులో ప్రతిభ చూపెట్టినవారికి అబ్దుల్ కలాం ఇనిస్టిట్యూట్ నందు ఫెబ్రవరి 19 న ప్రారంబించ బోయే నూతన బ్యాచ్ లలో 50శాతం ఫీజు తగ్గించి సహాయం చేయబడును. ఆసక్తి గల అభ్యర్థులు అందరూ పోటీ పరీక్షల నిపుణులు నుంచి ఉచిత గైడెన్స్ పొంద వచ్చు. ఈ సదస్సులో ప్రముఖ పోటీ పరీక్షల నిపుణులు గతంలో వేలాదిమంది విద్యార్థులకు సివిల్సలో ట్రైనింగ్ ఇచ్చిన అనుభవంవున్న మాజీ ఏపీ స్టడీ సర్కిల్లో డైరెక్టర్ ప్రొఫెసర్ మరియు హనుమంతులు ట్రస్ట్ అధ్యక్షుడు మరియు పూర్వ అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ హనుమంతు లజపతిరాయి పాల్గొంటారు. మరియు పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ అఫ్ ఇండియా, విశాఖపట్నం చాప్టర్ఛైర్మన్ పి.ఎల్.కె మూర్తి, ప్రముఖ IAS మెంటార్ సీనియర్ గ్రూప్-1 ఆఫీసర్ రాంగోపాల్ సార్ విచ్చేయుదురు ఉత్తరాంధ్ర ప్రాంతశీలో ముఖ్యంగా విశాఖపట్నం జిల్లాలోని విద్యార్థులు అత్యధిక సంఖ్యలో సివిల్స్, APPSC గ్రూప్స్-1 2 ౦ఱ, కానిస్టేబుల్స్ వంటి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారు.

ఈ నెలలో 20 వేల ఉద్యోగాలకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ లు విడుదల చేయనున్న నేపద్యంలో, సన్నద్ధం అవుతున్న విద్యార్థులు వారికున్న సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఈ సదస్సును ఏర్పాటు చేయడమైనది. తల్లి దండ్రులు మరియు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోన వలసినది గా కోరుచున్నాను.

వివరాల కొరకు సంప్రదించవలసిన నంబర్స్ : 9553050520, 7396815883, డా.ఎ.పీ.జే అబ్దుల్ కలాం స్ఫూర్తితో, దేశంలో ఆయన పేరుతో రాజమండ్రి నందు ప్రారంబించబడిన మొదటి సంస్థ కలాం ఐఏఎస్ ఇన్సిట్యూట్, విద్యార్థులు తమ ఉన్నత లక్ష్యాల సాధన కోసం ఒక మంచి వేదికగా ఏర్పడి 2013 నుండి ఇప్పటివరకు 198 సివిల్స్, గ్రూప్స్, 1081 మంది ఆఫీసర్స్ ను తయారు చేసియున్నది.

# వాసుపల్లి శ్రీహరికి కరాటేలో జాతీయస్థాయి గుర్తింపు



భీమునిపట్నం : భీమిలి మండలం మంగమారిపేటకు చెందిన వాసుపల్లి శీహరికి కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా సాన్ డాన్ బ్లాక్ బెల్ట్ ప్రకటించిందని కరాటే అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రెటరీ ఎ.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇటీవల కర్నూల్ లో జరిగిన కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ సెలక్షన్ కోసం విచ్చేసిన నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సెన్సెయ్ అల్తాఫ్ అలామ్ సాన్ డాన్ సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణత సాధించిన వాసుపల్లి శ్రీహరికి ప్రమాణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భారత షోటో గొజూర్యూ కరాటే సంస్థ చైర్మన్ మల్లా సూర్యారావు మాట్లాడుతూ శ్రీహరి చాలా కష్టపడి సాధించిన ఘనత అని అన్నారు ఈయనను తీర్చిదిద్దిన గురువులుగా మాకు ఎంతో గర్వకారణంగా భావిస్తున్నామన్నారు. మత్స్య కారుడు గా పేద కుటుంబంలో పుట్టినప్పటికీ పేదరికాన్ని పక్కన పెట్టి కరాటేలో జాతీయస్థాయి గుర్తింపు పొందడానికి శ్రీహరి చేసిన కృషి అభినందనీయం మని అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే అసోసి యేషన్ విశాఖపట్నం ప్రెసిడెంట్ సుధాకర్, విశాఖపట్నం చీఫ్ ఇన్స్ట్రక్టర్ బ్రహ్మాజీ మరియు బిజెపి నాయకులు డాక్టర్ వాయునందనరావు, రాజ్ కుమార్, పురోహిత్, పి.వి.వి.ప్రసాద్ రావు పట్నాయక్ బి.వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# 20 లీటర్ల నాటు సారాయి స్వాధీనం



## ఇద్దరు ముద్దాయిలు అరెస్టు; నాటు సారాయి రవాణాతో ఒక మోపెడ్ స్వాధీనం

పెద్దాపురం : ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారాయి మరియు అక్రమ మద్యం అరికట్టుటకై ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎంఆర్‌కె దాస్ ఆధ్వర్యంలో పెద్దాపురం మండలంలో దాడులు మరియు రూట్ వాచ్‌లు నిర్వహించగా కట్టమూరు గ్రామ పరిధిలో మోపెడ్ పై సారాయి రవాణా చేయుచున్న కాదా వెంకటరమణ అను ఒక వ్యక్తిని 10లీటర్ల సారాయితో పట్టుకుని మోపెడ్ స్వాధీనపరచుకుని అరెస్ట్ చేసి కేసు నమోదు చేయడమైనది. మరియు కాకినాడ ఇఎస్‌టిఎఫ్ టీమ్ జి.తిమ్మాపురం గ్రామంలో పాలిక వీరభధ్రరావు అను వ్యక్తిని 10 లీటర్ల సారాయితో పట్టుకుని అరెస్ట్ చేశారు. సదరు ఇద్దరు ముద్దాయిలను రిమాండ్‌కు పంపిం చడమైనది. ఈ దాడుల్లో పెద్దాపురం ఎంఆర్‌కె దాస్,సుభాని. కె.తాతారెడ్డి. జి.శ్రీనివాసరావులు తదితర స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నిత్యం ప్రజల కోసం పాటుపడే సీపీఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకన్న

అనంతగిరి : అనంతగిరి గిరిజన సంఘం కార్యాలయంలో శుక్రవారం పార్టీ సభ్యులకు రెండు రోజుల శిక్షణలో భాగంగా ఆయిన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం ఏదో చేస్తాదని ప్రజలు ఓట్లు వేసి నివాళులర్పించారు కానీ ఉన్న పింఛన్లు రేషన్ కార్డులు తొలగిస్తునరని వారు తెలిపారు తోలగించిన పింఛన్లు రేషన్ కార్డులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో లబ్ధిదారులతో కలిసి ఆందోళన ఉధ ృతం చేస్తామని హెచ్చరించారు నిత్యం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న సీపీఎం పార్టీ అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. ప్రభావతి డి.గంగరాజు కొండలరావు మోస్య సుబ్బారావు దేవన్న బుద్రయ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రి డిస్కవర్ ఇండియా' మ్యాగ్జిన్ రిలీజ్



విశాఖపట్నం : "ప్రి డిస్కవర్ ఇండియా" మ్యాగ్జిన్‌ను శుక్రవారం సాయంత్రం విజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో రిలీజ్ చేశారు. విజేఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, వినియోగదారుల హక్కుల సంస్థ డాక్టర్ వికాస్ పాండే లు ముఖ్య అతిధులుగా హాజరయి ఈ మ్యాగ్జిన్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రజ లకు ఉపయోగపడే ఎన్నో సేవలను ఈ మ్యాగ్జిన్ లో పొందు పరిచారని చెప్పారు. ప్రముఖ దర్శనీయ స్థలాలు, ఆరోగ్యానికి సంబంధించిన హెల్త్ టిప్స్, హాస్పిటల్, ఇతర మెడికల్ వివరాలను, అలాగే వివాహాది శుభకార్యక్రమాలకు అవసరమైన వివరాలు, గృహోపకరణాలు సంబంధించిన పూర్తి వివరాలను ఈ మ్యాగ్జిన్ లో పొందు పరిచారని పేర్కొన్నారు.ఈ మ్యాగ్జిన్ లో వివరాలు చాలామందికి ఉపయోగపడతాయని వెల్లడించారు. వినియోగదారుల హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వికాస్ పాండే మాట్లాడుతూ ఈ మ్యాగ్జిన్ నాలుగు విభాగాలుగా ప్రింట్ చేసి విడుదల చేశారని చెప్పారు.ఈ మ్యాగ్జిన్ లో చాలా సమాచారం ఉందన్నారు.ఈ మ్యాగ్జిన్ మార్కెట్ లోకి వెళ్తే మంచి స్పందన వస్తుందన్నారు. పిడీఐ సీఈఓ అమిత్ మాట్లాడుతూ గోవాలో ప్రారంభించిన ఈ సంస్థ నేడు ఒక మ్యాగ్జిన్ కూడా రిలీజ్ చేసి చాలా వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. ఖచ్చితంగా ఈ మ్యాగ్జిన్ అందరికి నచ్చి తీరుతుందని అన్నారు. త్వరలో తమ సంస్థ పిడీఐ వెబ్ ఛానెల్ ను కూడా ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. అనంతరం ప్రి డిస్కవర్ ఇండియా, కన్స్యూమర్ రైట్ ఆర్గనైజేషన్, సనరా ఫీనిక్స్ మూవీస్, రాస్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో వినియోగదారుల ఆధ్వర్యంలో హక్కులు-భాధ్యతలు అనే అంశం పై నిర్వహిస్తున్న జాతీయ స్థాయి షార్ట్ ఫిల్మ్ పోటీల పోస్టర్ ను విడుదల చేసారు.ఈ కార్యక్రమంలో చార్టెడ్ అకౌంటెంట్ రఘు రామ్, ప్రి డిస్కవర్ ఇండియా ఎండి మహేష్ జొన్నాడ, రాస్ టెక్నాలజీస్ ఎండి శరత్ చంద్ర, కీర్తన పేపర్ ప్లేట్స్ మానుఫ్యాక్చరింగ్ అధినేత వేణు గోపాల్,మధుర ఇన్ హొటల్ ఎండి శ్రీధర్, ప్రి డిస్కవర్ ఇండియా మీడియా అడ్వైజర్ సనరా వంశీ, సిబ్బంది హారిక, నిహారిక,రాధిక, కోమల్,ప్రియాంక, సురేష్, శశి, ఉదయ్ కిరణ్, శ్రీను, రామ్,యస్వంత్, శిరీషా, భాను తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల శిక్షణా సెంటర్‌ను సందర్శించిన ఆర్‌జెడి కె.నాగేశ్వరరావు



భీమునిపట్నం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాంప్రమగన్సివ్ లెర్నింగ్ ఎన్ హేన్స్ మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.. స్థానిక గవర్నమెంట్ హైస్కూల్‌లో ప్రాధమిక, ప్రాధమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు 5 రోజుల నుంచి శిక్షణా కార్యక్రమం జరుగుతున్నాయి. ఈ తరగతులు ఎలా జరుగుతున్నాయో చూడడానికి శుక్రవారం విశాఖపట్నం ఆర్‌జెడి కె.నాగేశ్వరరావు వచ్చి ప్రతీ ఒక ఉపాధ్యాయుడు నుండి ప్రతిస్పందనలు తీసుకున్నారు రాబోయే విద్యా సంవత్సరం నుండి విద్యా బోదన బాగా జరగా లని సలహాలు సూచనలు యిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖా ధికారి కె..ఎ. బాలామణి, ఎస్ ఆర్ జి సమతా, డిఆర్ జిలు జి.పరదేశి, ఆర్.అప్పారావు, వి.సంతోష్, సత్యం, ఎం.రమా దేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హైస్కూల్‌లో మొక్కలు నాటిన గీతం ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 13 వాలంటీర్లు

భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ హై స్కూల్ లో మూడు రోజుల నుంచి గీతం ఇంజి నీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 13 వాలం టీర్లు పాఠశాల పరిసరాలను శుభ్రపరచి, మొక్కలను నాటారు. అలాగే పాటశాల లో ఉన్న విద్యా ర్థులకు కంప్యూటర్ వల్ల ఉప యోగాలను వివరిం చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హై స్కూల్ హెచ్. ఎం.సి.హెచ్ చిన సూర్యనారాయణ, గీతం ఇంజి నీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 13 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ టి.శ్రీనివాసరావు, తది తరులు పాల్గొన్నారు.



# అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలి : శ్రీ కృష్ణానందపురి స్వామి



అమ్మవారి కోటి కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

విశాఖపట్నం : వన్‌టౌన్ రాజప్పనాయుడు వీధిలో గల శ్రీ గీతా భవనంలో శ్రీ గీతా ప్రచార సమితి కమిటీ వారి ఆధ్వర్యంలో వైదిక సాంప్రదాయ రీతిలో శ్రీ గీతాభవన్‌లో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ లలితా పరాభట్టారికా అమ్మవారి సన్నిధిలో సామూహికంగా కోటి కుంకుమార్చనలో భాగంగా సామూహికంగా శ్రీ లలితా సహస్ర నామ పారాయణ జరగింది. కోటి కుంకుమార్చనను పురస్కరించుకొని శ్రీ లలితా పరాభట్టారికా దేవికి ప్రత్యేక పూజలు, కుంకు మార్చనలు, దేవతార్చనలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెనుగొండ వాసవీ ధామ క్షేత్రం పీఠాధిపతి శ్రీ కృష్ణానందపురి భక్తులనుద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని దానికి తగిన ట్టుగా భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ఆరాధించాలని ఆరాధించడమే కాకుండా ప్రతిఫలాన్ని ఆశించకుండా శ్రీ లలితాదేవి అమ్మవారిని పూజించాలని పేర్కొన్నారు. లోక కళ్యాణార్థం శ్రీ గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో కోటి కుంకుమార్చన నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ప్రతి ఒక్కరు కోటికుంకుమార్చనలో పాల్గొని అమ్మవారి దయను, అనుగ్రహాన్ని పొందాలని కోరారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమార్చన నిర్వహించి శ్రీ లలితా సహస్రనామాన్ని సామూహికంగా పారాయణం చేశారు.

అనంతరం అమ్మవారికి దూప, దీప, నైవేద్యములు, మంగళ హారతి, మంత్రపుష్పములు భక్తితో సమర్పించడమైనది. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవా ధ్యక్షులు వై.కృష్ణమూర్తి, అధ్యక్షులు సిహెచ్.విశ్వేశ్వరరావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, సిహెచ్.జయలక్ష్మి, పి.ఆదిలక్ష్మి, జి.లక్ష్మినరసింహా, బి.సరళ, ఉపాధ్యక్షులు పి.జగన్ మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి ఎం.వనజాదేవి, కోశాధికారి జి.వి.ఆర్. ప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు. విచ్చేసిన వారందరికీ తీర్థ ప్రసాదం, అన్న ప్రసాదం వితరణ చేయడమైనది.

# బాలల సంరక్షణ విభాగంలో ఖాళీ పోస్టులకు ఇంటర్వ్యూలు



విశాఖపట్నం: జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థలో గల జిల్లా బాలల సంరక్షణ విభాగంలో ఖాళీ పోస్టులు మేనేజర్ (శిశు గృహ)-1, లీగల్ కమ్ ప్రొబేషన్ ఆఫీసర్-1, మరియు జిల్లా నందు 5 బాల సదనములు గల ఖాళీ పోస్టులు స్టోర్ కీపర్ కమ్ అకౌంటెంట్ (చింతపల్లి)-1, ఎడ్యుకేటర్ పోస్టులు (ఆర్ట్ & క్రాఫ్ట్, సైన్స్ & సోషల్ సబ్జెక్ట్స్) పిటి యోగా ఇనిస్టిట్యూట్ యొక్క ఇంటర్వ్యూలు ఎల్.శివశంకర్, ఐఎఎస్ జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జాయింట్ కలెక్టర్ ఛాంబర్, కలెక్టర్ ఆఫీసు, విశాఖపట్నం నందు నిర్వహించబడినవి. ఈ ఇంటర్వ్యూలు డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ మెంబర్స్ జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎన్.సీతా మహాలక్ష్మి, జిల్లా బాలల సంక్షేమ సమితి ఛైర్ పర్సన్ శ్యామల రాణి, నేచర్ ఎన్‌జివో డైరెక్టర్ బాలరాజు, జువెనైల్ జస్టిస్ బోర్డు మెంబర్ రాధ, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎ.సత్యనారాయణ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడినవి. ఈ ఇంట ర్వ్యూలో మేనేజర్ (శిశుగృహ) పోస్టునకు ఐదుగురు, లీగల్ కమ్ ప్రొబేషన్ ఆఫీసర్‌కు ముగ్గురు, స్టోర్ కీపర్ కమ్ అకౌంటెంట్ ఏడుగురు, ఎడ్యుకేటర్ (సైన్స్, మ్యాథ్స్) ఇద్దరు, ఎడ్యుకేటర్ (ఇంగ్లీష్ & అదర్స్) ఐదుగురు, ఎడ్యుకేటర్ (ఆర్ట్ & క్రాఫ్ట్) 14మంది హాజరైనారు.

# వంశీ అన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బొర



పరవాడ : వైసీపీ యంగ్ డైనిమిక్ లీడర్ వంశీకృష్ణ జన్మదిన వేడుకులు గురువారము అంగరంఘవైభవంగా జరిగాయి. దీంట్లో భాగంగా జిల్లాయాదవ్ సంఘం వైస్ ప్రెసిడెంట్ బొర సోమునాయుడు వంశీఅన్నకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు.అనంతము అందరూ వంశీఅన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీహోమం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హోమము ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనం,అమ్మవారికి మూల,మంత్ర జపములు, సప్తపతి పారాయణములు నిర్వహించారు.11 గం.లకు పూర్ణహుతి గావించారు. పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు ఇంద్రగంటి నరసింహమూర్తి ఆద్వర్యంలో దేవులపల్లి ప్రసాద్‌బి. చల్లపల్లి ప్రసాద్ శర్మ, ముత్య. వెంకట్రావు, కూచిభట్ల ప్రసాద్ మరియు వేదపండితులు,అర్చకులు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రసాద్, సూపరింటెండెంట్ కోటమర్తి సతీష్, ఆలయ సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు. వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం భక్తులకు తీర్ధ, ప్రసాదములు అందజేశారు.



# సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.1,00,116/- విరాళం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి సరూర్ నగర్ కి చెందిన వి.భవానీ శంకర్ రావు శ్రీమతి ఫని రాజకుమారి దంపతులు రూ.1,00,116/- విరాళమును అన్నదాన విభాగం సూపరింటెండెంట్ ఉమాపతి కి అందజేసి దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం ఏప్రిల్ 30న భవానీ శంకర్ రావు దంపతులు పేరున అన్నదానం జరిపించవలసినదిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను సూపరింటెండెంట్ ఉమాపతి అభినందించారు.ఈ కార్యక్రమంలో కంచిభట్ల.రాంబాబు పాల్గొన్నారు.



27వ వార్డు గొల్లలపాలెం జంక్షన్ లో గల శ్రీకృష్ణ మందిరం 7వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమము, అన్నసమారాధన లో పాల్గొన్న 27 వ వార్డ్ మాజీ కార్పొరేటర్, సాయి పూజా ఫౌండేషన్ చైర్మన్, వానపల్లి రవికుమార్, దేవాలయం అధ్యక్షులు నక్కా కాంతారావు, కార్యదర్శి వాసు, వెంకట రావు, వైఎస్సార్‌సీపీ 27వవార్డు నాయకులు బత్తిన నాగరాజు, వేణు, గణేష్, శ్రీనివాస్, కమిటీ సభ్యులు, మహిళలు పిల్లలు పాల్గొన్నారు.

# నేడు కశింకోటలో గౌరీ పరమేశ్వరుల ఉత్సవం

అనకాపల్లి : కశింకోట గౌరీ పరమేశ్వరుల ఉత్సవం శనివారం ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసారు. ఈసందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఎంపీ డాక్టర్ సత్యవతి ఎమ్మెల్యే అమర్‌నాధ్ మాజీ మంత్రులు దాడి వీరభద్రరావు, కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ, ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్, వైసీపీ దాడి రత్నాకర్ తదితరులు ముఖ్య అతిధులుగా హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. ఉదయం నుండి ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. సాయంత్రం నుండి డ్యాన్స్ బేబి డ్యాన్స్ రేలా రే రేలా డ్యాన్స్ షో వంటి, రోషన్ లాల్ ఆర్కెస్ట్రాతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నేల వేషాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి, విజయవంతం చేయాలని, కోరారు. ఉత్సవంలో భాగంగా శుక్రవారం సాయంత్రం గౌరీ పరమేశ్వరుల సారే ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కశింకోట ఎస్ఐ హిమగిరి ప్రారంభించారు.



# మద్యనిషేధానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది

**- త్వరలో అన్ని జిల్లాల్లో డి-అడిక్షన్ కేంద్రాలు**
**- రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు మద్దతివ్వాలి**
**- మద్య విమోచన ప్రచార కమిటీ ఛైర్మన్ లక్ష్మణరెడ్డి**



విజయనగరం : రాష్ట్రంలో దశలవారీగా మద్యనిషేదానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని మద్య విమోచన ప్రచార కమిటీ ఛైర్మన్ వి.లక్ష్మణరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజలకిచ్చిన హామీల్లో భాగంగా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 20శాతం మద్యం షాపులను తగ్గించడంతోపాటు, బెల్టుషాపులను పూర్తిగా నిర్మూలించిందన్నారు. విజయనగరం జిల్లాలో పర్యటిస్తున్న ఆయన శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ అతిధిగృహం వద్ద మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఛైర్మన్ లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ఒకవైపు దశలవారీగా మద్యాన్ని నిషేదిస్తూనే, ఈ వ్యసనం నుంచి బయటపడేందుకు ప్రతీ జిల్లాలో ఒక డి-అడిక్షన్ కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని, మరో రెండు నెలల్లో అన్ని జిల్లాల్లో ఇవి పనిచేస్తాయని చెప్పారు. వీటికి అదనంగా కేంద్ర ప్రభుత్వం మరో ఆరు కేంద్రాలను రాష్టానికి మంజూరు చేసిందని తెలిపారు. గత ప్రభుత్వం మద్యాన్ని ఆదాయవనరుగా మార్చి, ఎక్సైజ్ సిబ్బందికి లక్ష్యాలను విధిస్తూ, మద్యం విక్రయాలను విపరీతంగా ప్రోత్సహించిందని, ప్రస్తుత ప్రభుత్వం బెల్టు షాపులను పూర్తిగా నిర్మూలించిందని చెప్పారు. అయినప్పటికీ అక్కడక్కడా అక్రమంగా కొనసాగుతున్న బెల్టుషాపులు, నాటుసారా నియంత్రణకు 14500 టోల్‌ఫ్రీ నెంబరును ఏర్పాటు చేసిందని చెప్పారు. మద్యం వల్ల ఎక్కువగా పేదలే బలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏడాదికి సుమారు 40 వేల కోట్లు రూపాయలు మద్యం వల్ల ఆదాయం వస్తుండగా, దీనిలో దాదాపు 35 వేల కోట్లు పేదలు తాగే మద్యం ద్వారానే వస్తోందని చెప్పారు. అందు వల్లే మద్యం షాపులను ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకొని, షాపులను తెరిచి ఉంచే వేళలలను గణనీయంగా తగ్గించారన్నారు. ప్రభుత్వపరంగా ఒకవైపు దశలవారీ మద్యనిషేదాన్ని అమలు చేస్తూనే, మద్యపానం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలను విస్తృతం చేయనున్నామని చెప్పారు. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. అలాగే మద్యపానం జరిగే నష్టాలను వివరిస్తూ 7,8 తరగతుల్లో ఒక పాఠ్యాంశాన్ని కూడా పెట్టాలని ప్రభుత్వం యోచిస్తోందన్నారు. అలాగే మద్యనిషేదానికి క్షేత్రస్థాయిలో ఉన్న వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, డ్వాక్రా సంఘాలను కూడా వినియోగించుకుంటామని, వివిధ ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తామని చెప్పారు. మద్యనిషేదం అమలుకు రాష్ట్రంలో గట్టి రాజకీయ సంకల్పం, అధికార సంకల్పం కూడా ఉందని, దానికి ప్రజా సంకల్పం కూడా తోడుకావాలని కోరారు. మద్యనిషేదానికి పార్టీల కతీతంగా రాష్ట్రంలోని అన్ని పార్టీలు మద్దతివ్వాలని ఛైర్మన్ లక్ష్మణరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో ఎక్సైజ్‌డిప్యూటీ కమిషనర్ వై.బి.భాస్కరరావు, అసిస్టెంట్ కమిషనర్ ఎస్‌వివిఎన్ బాబ్జీరావు, సిఐ కె.సురేష్, ఎస్ఐ చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.



అనంతగిరి మండలంలో గల బొర్రా పంచాయతీ ప్రముఖ పర్యాటక కేంద్రమైన బొర్రా గుహలు వద్ద పారిశుధ్యం నిర్వహణకు సంబంధించిన అంశాలపై పంచాయతీ సెక్రటరీ కార్యదర్శితో కలిసి స్థానిక షాపుల నిర్వాహకులకు సూచనలు ఇస్తున్న అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉప్పలపాటి కూర్మారావు

# ముమ్మరంగా ఎక్సైజ్ శాఖ దాడులు

అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులను ముమ్మరం చేశారు. 11రోజులు పాటు 512 ఎకరాల్లో సారా తయారు చేస్తున్న వారిపై పోలీసులు దాడులు చేశారు. సారా తయారు చేయడానికి గంజాయి మొక్కల ధ్వంసం కారణంగా బహిరంగ మార్కెట్లో 76 కోట్లు నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేశారు. ?కాగా అక్రమంగా సారా తయారు చేస్తున్న 15మందిని అరెస్ట్ చేశామని, 13 కేసులు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు.

ఇప్పటి వరకు 84వేల 115 లీటర్ల సారా ధ్వంసం చేస్తున్నామని, గత ఐదు నెలల్లో అక్రమ దుకాణాలపై 4010 కేసులు నమోదు చేశామని పోలీసు అధికారులు తెలిపారు. రాత్రి 8 గంటలకే మద్యం దుకాణాలు మూతపడుతుండటం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీకి చెందిన వ్యక్తులే గతంలో పెద్ద ఎత్తున మద్యం దుకాణాలు నడిపేవారని ఉప ముఖ్యమంత్రి, ఎక్సైజ్ శాఖ మంత్రి కె.నారాయణస్వామి విమర్శించారు.

# కాంగ్రెస్‌కు జవసత్వాలు మీరే



కాకినాడ : ఈ నెల 12వ తేదీన పిసిసి అధ్యక్షులు శైలజానాథ్ కాకినాడలో నిర్వహించే బహిరంగ సభలో పూర్తిస్థాయిలో కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ బిసి సెల్ ఛైర్మన్ నులుకుర్తి వెంకటేశ్వరరావు, కాకినాడ నగర అధ్యక్షుడు ఆకుల వెంకటరమణ తదితరులు పేర్కొన్నారు. శైలజానాథ్ రాకకోసం ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ఈ బృందానికి రోజురోజుకూ పెరుగుతున్న కాంగ్రెస్ కార్యకర్తల సంఖ్య ఉత్సాహాన్నిస్తోందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు కార్యకర్తలేనని నాయకులు పేర్కొన్నారు.

# సచివాలయాలను పరిశీలించిన ఎమ్మెల్యే గణబాబు..

## ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా..



సింధియా/ములగాడ:జీవీఎంసీ 48వ వార్డు ఇందిరాకాలనీ, జనతాకాలనీలలో గల గ్రామ సచివాలయాలను శుక్రవారం విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు పరిశీలించారు. సచివాలయాలలో ఎంతమంది సిబ్బంది ఉన్నారో, వారి పనితీరు ఎలా ఉన్నదో, ప్రజలకు అందుబాటులో సేవలు ఏ విధంగా ఉన్నాయో తదితర అంశాలపై ఆరా తీసారు. గత ప్రభుత్వ హయాంలో తాను ఎంతో ముందుచూపుతో ప్రతీ గ్రామంలో సామాజిక భవనాలను నిర్మించడం జరిగిందని అలా నిర్మించిన భవనాలే నేడు సచివాలయాలకు ఉపయోగపడుతున్నాయి అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో రెవెన్యూ, వెల్ఫేర్, శానిటేషన్ తదితర అంశాలపై ఫిర్యాదులు అధికంగా వస్తాయని అలా వచ్చిన ఫిర్యాదులన్నీ సకాలంలో పరిష్కరించాలని ఆయన సూచించారు. ప్రజలను సచివాలయాకు వచ్చి ప్రజా సమస్యలపై ఫిర్యాదులు చేసేలా గ్రామ వాలెంటీర్లు చొరవ తీసుకోవాలన్నారు. గతంలో సచివాలయ వ్యవస్థ గాని, వాలెంటరీ వ్యవస్థ గాని, కార్పొరేటర్లు గాని లేరని అయినప్పటికీ నిత్యం తానే వార్డుల్లో పర్యటనలు జరిపి ప్రజా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడం జరిగిందని నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసానని ప్రస్తుతం సచివాలయ వ్యవస్థ అమలులోకి వచ్చింది కాబట్టి సచివాలయంలో అంతా యువతే ఉండడం వలన ప్రజా సమస్యలను పరిష్కరించడం సులభతరమవుతుందన్నారు. సచివాలయంలో ఇంకా ఏఏ వసతులు అవసరమో తెలియజేస్తే వెంటనే వాటిని సమకూర్చడం జరుగుతుందన్నారు, ఉదాహరణకు వికలాంగుల కి సదరన్ రిజిస్ట్రేషన్ చేసుకునే సదుపాయం సచివాలయం లో కల్పించాలని అన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేయాలని ఈ నెల అధికంగా పింఛన్ లు తొలగింపబడ్డాయని అలా తొలగించిన వాటిలో అధికంగా అర్హులు పింఛన్ లే ఉన్నాయని వాటిపై దర్యాప్తు జరిపి అర్హుల పింఛన్లను పునరుద్దరుంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు జోజి, కార్యకర్తలు తదితరులు పాల్గున్నారు.

# మహాత్మా జ్యోతిభాపూలే బిసి గురుకుల జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

అమలాపురం : మహాత్మా జ్యోతిభాపూలే బి.సి. గురుకుల జూనియర్ కళాశాలలో 2020-21 విద్యా సంవత్సరానికి గాను కళాశాలల్లో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండలంలోని సమనస బిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ డా॥ వై.టి.యస్. రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యేడాది మార్చిలో 10వ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులు (బాలురు, బాలికలు) తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 30.04.2020 నాటికి 15 సం॥ల నుండి 16 సం॥ల మధ్య వయస్సున్న వారు ఇందుకు అర్హులని పేర్కొన్నారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. లక్షకు మించి ఉండరాదు. జూనియర్ కళాశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో బోధన, ఉచిత భోజన, గృహవసతి సదుపాయములు ఉండును. బిసి జూనియర్ కళాశాల మోపిదేవి, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలలో గల బాలురకు మరియు తానంలో గల బిసి జూనియర్ కళాశాల (బాలికలు) తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, విజయనగరం, జిల్లాలో బాలికల ప్రవేశం కొరకు దరఖాస్తులు కోరుచున్నారు. దరఖాస్తులు ఆన్‌లైన్ www.janmabhumi.ap.gov.in వెబ్ అడ్రస్ ద్వారా అందజేయవలెనన్నారు. దరఖాస్తు చేయుటకు చివరి తేదీ 25.02.2020, పరీక్ష తేదీ 08.03.2020 సమయం 11.00 గం.ల నుండి మధ్యాహ్నం 1.30 ని.ల వరకూ జరుగునని, పరీక్ష ఫీజు 250 రూపాయలు చెల్లించవలెనన్నారు.

# ముస్లింలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునేది లేదు

## మంత్రి అనిల్‌కుమార్ యాదవ్



నంద్యాల: రాష్ట్రంలో ఎవరికి అన్యాయం జరిగినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహించరని మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం కర్నూలు జిల్లా నంద్యాలలో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ముస్లింలకు అన్యాయం జరిగితే మౌనంగా ఉండే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఎన్‌ఆర్‌సీని రాష్ట్రంలోకి రానిచ్చే ప్రసక్తే లేదని సీఎం వైఎస్ జగన్ స్పష్టంగా చెప్పారని తెలిపారు. నంద్యాలలో ఎక్కువ శాతం ముస్లింలు ఉన్నారని.. తాను నెల్లూరు రాజకీయాల్లో పోటీ చేసిన ప్రతీసారి ముస్లింలు వలనే గెలవగలిగానని ఆయన పేర్కొన్నారు.

**టీడీపీ ఎంపీలు ఎందుకు మాట్లాడలేదు..?**

సున్నితమైన అంశాలను రాజకీయం చేయడం మంచిది కాదని మంత్రి అనిల్ తెలిపారు. పార్లమెంటులో తమ ఎంపీ మిథున్ రెడ్డి ఎన్‌ఆర్‌సీని వ్యతిరేకిస్తూ మాట్లాడారని.. టీడీపీ ఎంపీలు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. అమరావతి అంటూ.. చంద్రబాబుకు జోలె పట్టుకుని బిక్షాటన చేయడం మాత్రమే తెలుసునని.. ఎన్‌ఆర్‌సీ, ఎన్‌పీఆర్, సీఏఏపై మాట్లాడే దమ్ము లేదని దుయ్యబట్టారు. కేవలం 29 గ్రామాల కోసం ఆయన బినామీ, బంధువుల ఆస్తులు పోతాయని జోలె పట్టుకుని తిరుగుతున్నారని విమర్శించారు.

**ఆయన సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు..**

151 అసెంబ్లీ సీట్లు సాధించి.. దేశంలోనే చరిత్ర సృష్టించిన వైఎస్సార్‌సీపీ లాంటి పార్టీని గాలిలో కలుపుతామంటారా అంటూ టీడీపీపై నిప్పులు చెరిగారు. సీఎం వైఎస్ జగన్ 10 సంవత్సరాల తన రెక్కల కష్టంతో.. 3 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజల మన్ననలు పొంది సంచలన విజయం సాధించారని పేర్కొన్నారు. సొంత మామకే వెన్నుపోటు పొడిచి టీడీపీని లాక్కున చంద్రబాబు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎన్టీఆర్ పెట్టిన తెలుగుదేశం పార్టీని పక్కన పెట్టి.. దమ్ముంటే సొంతగా పార్టీ పెట్టి గెలవాలని చంద్రబాబుకు మంత్రి అనిల్‌కుమార్ సవాల్ విసిరారు. ఎన్టీఆర్ పెట్టిన పార్టీపై మమకారంతో చంద్రబాబుకు ఓట్లు వస్తున్నాయి తప్ప.. ఆయన ముఖం చూసి కాదన్నారు. లేకుంటే చంద్రబాబుకు డిపాజిట్లు కూడా రావని విమర్శించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మూడో నేత్రం తెరిస్తే చంద్రబాబు భస్మం అవుతాడని.. కానీ ఆయనలో క్షమా,దయా గుణం ఉండటంతో టీడీపీ ఎన్ని కుట్రలు చేస్తున్నా సహిస్తున్నారని మంత్రి అనిల్ పేర్కొన్నారు.

# పరిపాలనా వికేంద్రీకరణతో ప్రగతి సాధ్యం

## వైఎస్ఆర్ఎస్‌యూ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



విశాఖపట్నం: రాష్ట్రంలో పరిపాలనా వికేంద్రీకరణను స్వాగిస్తూ వైఎస్ఆర్ విద్యార్థి విభాగం విశాఖ పార్లమెంటరీ అద్యక్షుడు బి.కాంతారావు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఏయూ నుంచి సిరిపురం కూడలి వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు ప్రాంతాలను అభివృద్ధి చేసే దిశగా ఈ నిర్ణయం నిలుస్తుందన్నారు.

వైఎస్ఆర్‌సిపి నగర అధ్యక్షుడు వంశీక్రిష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రెండు నాల్కలు, రెండు కళ్ల సిద్ధాంతంతో రాష్ట్రంలో అనవసర రాద్ధాంతం చేస్తున్నారన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ రాష్ట్రంలో అశాంతిని సృష్టించే దిశగా పనిచేస్తున్నారన్నారు.

తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల మాట్లాడుతూ ఉత్తరాంధ్ర వనరుల సద్వినియోగం చేస్తూ, వలసలు నివారణకు ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. వైఎస్ఆర్ఎస్‌యూ విశాఖ పార్లమెంటరీ అద్యక్షుడు బి.కాంతారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి తీసుకున్న మూడు రాజధానుల నిర్ణయాన్ని ప్రజలంతా హర్షిస్తూ స్వాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ ఎస్‌యూ నాయకులు కొయ్యప్రసాద రెడ్డి, ఐ.హెచ్ ఫారూకీ, మంత్రి రాజశేఖర్, పీల వెంకట లక్ష్మి, పీలా ఉమారాణి, వైఎస్ఆర్ఎస్‌యూ నాయకులు టి.సురేష్ కుమార్, ఎస్.కుమార స్వామి, ఎం.కళ్యాణ్, ఎం.సురేష్, ధీరజ్, సి.హెచ్ క్రాంతి కిరణ్, సాయిక్రిష్ణ, నిషేక్, ప్రసాద్, రంజిత్, భరత్ తదితరులు పాల్గొన్నారు. ం

# పరీక్ష గడువు 22 వరకే

**- ఓపెన్ స్కూలు పరీక్షలు మే నెలలో**

**- ఇప్పటికే నమోదైన 20వేల మంది విద్యార్థులు**

**- ఏర్పాట్లు చూస్తున్న డిఇవో, ఓపెన్ స్కూలు కో-ఆర్డినేటర్‌లు**

కాకినాడ : విద్యార్థులు తమ జ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ప్రత్యేక మార్గాన్ని ఏర్పాటు చేసిన ఓపెన్ స్కూలు విద్యావిధానంలో మే నెలలో పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో ఈ నెల 22 వరకు పరీక్ష రుసుము చెల్లించేందుకు విద్యాశాఖ గడువు విధించింది. ఓపెన్ స్కూలు జిల్లా ఛైర్మన్, కలెక్టర్ మురళీధర్ రెడ్డి ఈమేరకు ఇప్పటికే జిల్లా విద్యాశాఖాధికారి అబ్రహంతో ఓపెన్ స్కూలు జిల్లా కో-ఆర్డినేటర్ కొమ్మన జనార్ధనరావుకు ఆదేశాలు జారీ చేశారు. దాంతో, డిఇవో, ఓపెన్ స్కూలు కో-ఆర్డినేటర్లు పరీక్షల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. 10వ తరగతి విద్యార్థులు ప్రతి సబ్జెక్టుకు రూ.100 చొప్పున, ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రతి సబ్జెక్టుకు రూ.150 చొప్పున ఆన్‌లైన్ లేదా మీసేవ కేంద్రాల ద్వారా చెల్లించాల్సి వుంటుందని డిఇవో తదితరులు తెలిపారు. ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈ గడువు ఈ నెల 22తో పూర్తవుతుందని వారు చెప్పారు. అనంతరం ప్రతి సబ్జెక్టు పైనా ఫైను ఉంటుందన్నారు. ఓపెన్ స్కూలు అడ్మిషన్లు ప్రారంభమైనప్పటి నుంచి ముగించే వరకూ సుమారు 20 వేలమందికి పైగా



విద్యార్థులు అటు 10వ తరగతికి, ఇటు ఇంటర్మీడియట్‌కు హాజరు కాబోతున్న సంగతి తెలిసిందే. ఈ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు రకరకాల స్క్వాడ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు జనార్ధన్ తెలిపారు. అంతేకాకుండా, విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు తగిన వైద్య సహకారాన్ని అందించేందుకు ఇప్పటికే జిల్లా వైద్యారోగ్యశాఖాధికారిని సంప్రదించడం జరిగిందన్నారు. దాంతోపాటు ఆర్టీసీ అధికారులతో కూడా చర్చించడం ద్వారా బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు సహకరించాలని కోరినట్టు చెప్పారు.

# పాక్ విద్యార్థులను చైనానుంచి వెనక్కు తీసుకువస్తాం

**-మోదీ సర్కారు కీలక నిర్ణయం**

**- విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ రాజ్యసభలో ప్రకటన**



న్యూఢిల్లీ: మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. కరోనా విజృంభిస్తోన్న తరుణంలో చైనా వూహాన్ నుంచి పాకిస్థాన్ జాతీయులను ఇస్లామా బాద్‌కు తరలించేందుకు సిద్ధమని ప్రకటించింది. పొరుగుదేశం ప్రథమం విధానం మేరకు పాకిస్థాన్‌కు సహకరించేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ రాజ్యసభలో ప్రకటన చేశారు. వూహాన్‌లోని భారతీయులతో పాటు పొరుగుదేశాలకు చెందిన అందరినీ తీసుకువస్తామన్నారు. వాస్తవానికి చైనా నుంచి భారత్ ఇటీవలే తమ పౌరులను వెనక్కు తీసుకువచ్చింది. ఇండోనేషియా, సూడాన్ దేశాలు కూడా తమ జాతీయులను వెనక్కు పిలుచుకున్నాయి. అయితే పాకిస్థాన్ మాత్రం అశక్తత వ్యక్తం చేసింది. కరోనా వైరస్‌ను ఎదుర్కోగలిగే శక్తి తమకు లేదని పాక్ విద్యార్థులంతా వూహాన్‌లోనే ఉండిపోవాలని సూచించింది. ఇమ్రాన్ సర్కారు నిర్ణయంతో పాక్ విద్యార్థులు షాక్‌కు గురయ్యారు. ఇమ్రాన్ సర్కారు అసమర్థతపై దుమ్మెత్తిపోశారు. ప్రపంచవ్యాప్తంగా కూడా పాకిస్థాన్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ తరుణంలో కష్టాల్లో ఉన్న పాక్ విద్యార్థులను రక్షించేందుకు భారత్ ముందుకు రావడంపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# క్లీన్ యానాంకు అందరూ సహకరించండి

## పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్ కిరణ్ బేడీ

యానాం: యానాం నియోజక వర్గాన్ని స్వచ్ఛ, గ్రీన్, క్లీన్ యానాంగా చేయుటకు అందరూ సహకరించాలని పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్ కిరణ్ బేడి విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆమె యానాం రెండు రోజుల పర్యటనలో భాగంగా చివరి రోజు అయిన శుక్రవారం స్థానిక పరిపాలన అధికారి కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ క్లీన్ యానాం కొరకు మున్సిపాలిటీ, ప్రజా పనుల శాఖ, టీచర్స్, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు అందరి సహకారంతో క్లీన్ యానాం కొరకు అందరూ సహకరించాలని అన్నారు . ఈ క్లీన్ యానాం కొరకు ఖర్చు లేకుండా యానాం నియోజకవర్గాన్ని పట్టణ గ్రామీణ ప్రాంతాలగా చేసి ప్రతి ఆది, శనివారాలలో ఈ స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించాలన్నారు .నిరుద్యోగ సమస్య ,ప్రభుత్వ ఉద్యోగులు వేల తరబడి ఒకే చోట పనిచేసే వారి బదిలీలు ,మద్యం సమస్యలు ,తదితర వాటిని అధికారులు చర్యలు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటాను అన్నారు . యానాం ప్రాంత గోదావరి రక్షణ గోడకు సంబంధించి 139 కోట్లు నిధుల విడుదలపై విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ నిధులు విడుదల కావడం అనేది అబద్ధం అన్నారు .మార్చి 15న మరల యానాం పర్యటనకు వస్తానని యానాం వచ్చేసరికి క్లీన్ యానాంగా ఉండాలని అన్నారు ,ప్రజల నిరసనలపై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ నిరసనలు చేసుకునే హక్కు ప్రతీ ఒక్కరికీ




ఉందని బ్లాక్ డ్రెస్, బ్లాక్ బుడగలు అంటే వారికి ఇష్టమన్నారు .బీట్ ఆఫీసర్‌లను ప్రతిష్టచేసి నియోజవర్గంలో ఎటువంటి సమస్యలు లేకుండా చేస్తానన్నారు అంతకుముందు జరిగిన గవర్నర్ పర్యటనలో భాగంగా యానాం పోలీస్ స్టేషన్ సందర్శించి పోలీసులకు విధులపై పలు సూచనలు చేశారు. అనంతరం స్థానిక ఎస్ ఆర్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో విద్యపై పలు సూచనలు చేశారు .ఉపాధ్యాయులందరూ స్వచ్ఛభారత్‌లో పాల్గొనాలని అన్నారు .అదేవిధంగా అధికారులతో పరిపాలన కార్యాలయంలో సమావేశం నిర్వహించి ప్రజలందరికి ఉపయోగపడే విధంగా పని చేయాలన్నారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పయన మయ్యారు.

# యువత ఛేంజ్‌మేకర్‌లుగా ఎదగాలి

- బిసిసిఐ సెలక్షన్ కమిటి ఛైర్మన్ ఎమ్.ఎస్.కె. ప్రసాద్
- గీతం వేదికగా సిఐఐ యంగ్ ఇండియన్స్ వార్షికోత్సవం




సాగర్‌నగర్ : నలుగురూ నడిచే మార్గంలో కాకుండా సమాజంలో మార్పును తీసుకు రావడానికి విభిన్నంగా ఆలోచించే, దేశం కోసం త్యాగం చేసే ఉన్నత వ్యక్తిత్వం గల ఛేంజ్‌మేకర్‌లుగా యువతరం ఎదగాలని భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) సెలక్షన్ కమిటి ఛైర్మన్ ఎమ్.ఎస్.కె.ప్రసాద్ పిలుపునిచ్చారు. భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ), యంగ్ ఇండియన్స్ విశాఖపట్నం ఛాప్టర్ వార్షిక ఉత్సవంలో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్.ఎస్.కె. ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. బ్రిటీష్ పాలనలో భారత ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూసి మహాత్మ గాంధీ సత్యా గ్రహం మార్గంలో స్వాతంత్ర్యాన్ని సాధించారని ఆయనను మించిన ప్రపంచంలోనే అనుసరించతగ్గ గేమ్ ఛేంజర్ మరొకరు లేరన్నారు. ఈ సందర్భంగా ఎమ్.ఎస్.కె.ప్రసాద్ తాను క్రికెట్ క్రీడను వృత్తిగా స్వీకరించడానికి గల కారణాలను వివరించారు. రాంచీ వంటి చిన్న పట్నం నుంచి వచ్చిన ఎమ్.ఎస్.దోనీ భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా రాణించి గేమ్ ఛేంజర్‌గా ఎలామారింది తెలియజేశారు. 2007 సంవత్సరంలో యువరాజ్‌సింగ్, ధోనిల మధ్య కెప్టెన్‌గా ఎవరిని ఎంపిక చేసుకోవాలి అన్న చర్చలో యువరాజ్‌ను అమితంగా అభిమానించే సచిన్‌టెండూల్కర్ సహితం ధోని కెప్టెన్‌గా ఉండాలని కోరడం ధోనికి గల విశిష్ఠతను తెలియ జేసిందన్నారు. యువత ప్రతికూల పరిస్థితలను ఎదుర్కొంటూ పోరాడితే విజయాలు ముందుకు వచ్చి నిలుస్తాయి అనేందుకు ఇవి ఉధాహరణ అన్నారు.

ప్రముఖ తెలుగు సినిమా గీత రచయిత అనంతశ్రీరామ్ మాట్లాడుతూ తాను తెలుగు సినిమా పాటల రచయితగా ఎదగటానికి గల కారణాలను వివరిస్తూ సమాజంలో అవలక్షణాలను చూసి వాటిని మార్చాలి అనుకోకుండా యువత ముందుగా తామే మారడం ప్రారంభించాలన్నారు. తెలుగు పాప్ సంగీతంలో తొలి గాయకురాలుగా పేరొందిన స్మిత మాట్లాడుతూ కేసెట్‌ల ద్వారా సంగీతం వినే రోజల నుంచి నేటి వరుకు తాను ఎదుర్కొన్న సవాళ్ళను వివరించారు. ప్రస్తుతం యువరానర్ పేరుతో కొత్త మొబైల్ యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. దీని ద్వారా ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళవచ్చునని తెలిపారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ యువతకు ఎదగటానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. నేటి తరం స్టార్ట్‌ప్‌లతో పాటు మొబైల్ ఫోన్లు ఆధారంగా వివిధ వ్యాపారాలను విజయవంతంగా నడుపుతోందన్నారు. సిఐఐ విశాఖ జోన్ ఛైర్మన్ కె.వి.వి. రాజు, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డైరక్టర్ ప్రొఫసర్ వై.గౌతమ్‌రావు, సిఐఐ ప్రతినిధులు కె.పవన్‌కృష్ణ, అభినష్ నాయక్, యంగ్ ఇండియన్స్ విశాఖ శాఖ సహ ఛైర్మన్ పి.ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ

# అతిశక్తివంతంగా ఎదుగుతోంది

- రాష్ట్ర పర్యటనలో భాగంగా తిరుపతిలో డీసీసీ సమావేశం - రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తథ్యం

- ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శైలజానాథ్



తిరుపతి : రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాల దృష్ట్యా ప్రస్తుత ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అతిశక్తివంతంగా ఎదుగుతోందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శైలజానాథ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన శైలజానాథ్ పార్టీ అభివృద్ధి కొరకు చేస్తున్న రాష్ట్ర పర్యటనలో భాగంగా మొట్టమొదటిసారిగా శుక్రవారం తిరుపతిలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు మస్తాన్ అలీ, తులసి రెడ్డి మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి హాజరయ్యారు. ముందుగా డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ నాయకులను పీసీసీ అధ్యక్షునికి పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పీసీసీ అధ్యక్షుడు శైలజానాథ్ మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన జాతీయ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పూర్వవైభవాన్ని సాధించేందుకు ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పార్టీ అభివృద్ధి కొరకు శ్రమించాలన్నారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ సంపూర్ణ అభివృద్ధి జరగాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కలిగి ఉందని, జాతీయ కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంకుగా ఉన్న బడుగు, బలహీన వర్గాల ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని, వారందరినీ ఒకేతాటిపై నడిపి చైతన్యవంతులను చేసిననాడే పార్టీ పురోగతి సాధిస్తుందని ఆమె ఆశాబావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పార్టీ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ విధివిధానాలను ప్రజలకు చేరవేసేందుకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్రమంతా పర్యటన జరుగుతోందని, అందులో భాగంగానే జిల్లాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహించి కార్యకర్తలను చైతన్యవంతులను చేయడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చింతా మోహన్, యూత్ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళలు మరియు అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

**నిర్భయ కేసు**

# డెత్ వారెంట్లు ఇప్పుడే జారీ చేయలేం!

- పెండింగ్‌లో న్యాయపరమైన అంశాలు
- తీహార్ జైలు అభ్యర్థనను తిరస్కరించిన పాటియాల కోర్టు

న్యూఢిల్లీ : నిర్భయ దోషులను ఉరి తీసేందుకు మరోసారి డెత్ వారెంట్లు జారీ చేయాలన్న తీహార్ జైలు అధికారుల అభ్యర్థనను ఢిల్లీలోని పాటియాల హౌజ్ కోర్టు తిరస్కరించింది.



దోషులు ముఖేష్ సింగ్, వినయ్ శర్మ, పవన్ గుప్తా, అక్షయ్ ఠాకూర్ న్యాయపరమైన అంశాలు పెండింగ్‌లో ఉన్నందుకు డెత్ వారెంట్లు జారీ చేయలేమని తెలిపింది. ప్రతిపాదనల ఆధారంగా డెత్ వారెంట్లు జారీచేయలేమని స్పష్టంచేసింది.

కాగా, నిర్భయ దోషులు నలుగురూ న్యాయ పరమైన అవకాశాలను వినియోగించుకోవడానికి ఢిల్లీ హైకోర్టు వారం రోజుల గడువు విధించిన సంగతి తెలిసిందే.

దోషులను విడివిడిగా కాకుండా అందరికీ ఒకేసారి శిక్ష అమలుచేయాలని హైకోర్టు తేల్చి చెప్పింది.

నిర్భయ దోషులకు విధించిన మరణశిక్ష అమలులో ఆలస్యాన్ని సవాల్ చేస్తూ కేంద్రం ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. ఫిబ్రవరి 5న ఈ మేరకు తీర్పు వెలువరించింది.

## నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్‌లో

# శ్రీచైతన్య స్కూల్ సంచలనం



విశాఖపట్నం : కేంద్ర ప్రభుత్వం మరియు ఎన్‌సిఇఆర్‌టి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్-2020 ఫస్ట్ లెవెల్ ఫలితాలలో శ్రీచైతన్య స్కూల్, వైజాగ్ జోన్ నుంచి 90 మంది విద్యార్థులు అర్హత సాధించారు. వీరిలో ఒక్క విశాఖపట్నం నుండే రికార్డు స్థాయిలో 63 మంది శ్రీచైతన్య విద్యార్థులు ఎంపికయి, విశాఖపట్నంలో మరే ఇతర విద్యాసంస్థలకి సాధ్యంకాని రీతిలో సంచలన విజయం సాధించారని శ్రీచైతన్య స్కూల్స్, ఉత్తరాంధ్రా ఎ.జి.ఎమ్. -ఎమ్.వి.సురేష్ తెలిపారు. అంతే కాకుండా వివిధ కేటగిరీలలో రాష్ట్ర స్థాయిలో 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10 ర్యాంకులు సాధించటం నిజంగా సంచలనమేనని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నుండి మొత్తం 294మంది విద్యార్థులను ఎంపిక చేయగా వారిలో రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క శ్రీ చైతన్య స్కూల్ నుండే 227 (77.2%) మంది విద్యార్థులు ఎంపికయ్యారని, అలాగే రాష్ట్ర స్థాయి వివిధ కేటగిరీలలో 10లోపు 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10 వంటి ర్యాంకులు సాధించి చరిత్రను తిరగరాశారని శ్రీచైతన్య స్కూల్స్, అకడమిక్ డైరక్టర్ సీమ తెలిపారు.

ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ బి.ఎస్.రావు మాట్లాడుతూ ఈ ఫలితాలలో శ్రీచైతన్య స్కూల్, వైజాగ్ జోన్ రాష్ట్రంలోనే నెం.1 స్థానాన్ని నిలబెట్టుకుందని, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, ప్రత్యేకమైన ప్రణాళికలతో కూడిన టెక్నో, సి-బ్యాచ్, మరియు మెడికాన్ వంటి విశిష్టమైన ప్రోగ్రాముల ద్వారా ఇంతటి ఘన విజయాలు సాధించగలుగుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య స్కూల్ రామ్‌నగర్ బ్రాంచ్‌లో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో శ్రీచైతన్య స్కూల్స్ ఉత్తరాంధ్రా ఎ.జి.ఎమ్-ఎమ్.వి.సురేష్ సెలక్షన్స్ సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ అభినందన సభలో రీజనల్ ఇన్ చార్ వై.ఆశిబాబు, ప్రిన్సిపాల్స్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖలో జరిగే మిలన్-2020 విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టరు వి. వినయ్ చంద్



విశాఖపట్నం : వచ్చే నెలలో విశాఖపట్నం లో జరిగే మిలన్ 2020 (మల్టీ లిటరల్ నావెల్ ఎక్సర్సైజ్) కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు మనకి విశాఖ నౌకాదళానికి సహాయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ ఆదేశించారు. ఈ విషయమై శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నేవీ, పోలీసు, ఎయిర్ పోర్ట్, విశాఖపోర్టు, జీవీఎంసీ, విఎంఆర్ డిఎ, ఆర్టీసీ విద్యుత్ పర్యాటక శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం మార్చి 18వ తేదీ నుండి 27వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతుందన్నారు. ప్రపంచంలోని హిందూ మహాసముద్ర ప్రాంత 41 దేశాలకు చెందిన నావికాదళ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతినిధులు జిల్లాలోని పర్యాటక ఒక ప్రాంతాలను దర్శించారు ఉన్నారని చెప్పారు. మిలన్ సభ్యులకు నగరం ఘనంగా స్వాగతం పలకాలని, నగరాన్ని అందంగా తీర్చిదిద్దాలని, వారికే అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. విశాఖ ఆతిధ్యాన్ని ఆదరణను మరువ లేని రీతిలో ఏర్పాట్లు చేయాలన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు చారిత్రక అంశాలు,

మన ప్రాంతంలోని ప్రాచీన ఆధునిక నాగరికత, అభివృద్ధిని వారు ఆకళింపు చేసుకునే రీతిలో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అంతర్జాతీయ ప్రతినిధులు వస్తున్నందున భద్రతా వలయాన్ని ఏర్పాటు చేయవలసి ఉంది అన్నారు. నౌకాదళ అధికారి మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మిలన్ కార్యక్రమం జరుగుతుందని, ఈ సంవత్సరం విశాఖలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో నున్న దక్షిణ ఆసియా ఆఫ్రికా యూరప్ లలోని 48 దేశాలకు చెందిన నౌకాదళ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. వారికి ఆతిథ్యం ఇచ్చి మన ప్రాంతాన్ని చూపించేందుకు అధికారులు తమకు సహకరించవలసినదిగా కోరారు. ఈ సమావేశంలో వి.ఎం ఆర్ డి ఎ అడిషనల్ కమిషనర్ మనజీర్ జిలాని, డీసీపీ రంగారెడ్డి, డిఆర్ ఓ ఎం శ్రీదేవి, జీవీఎంసీ జెడ్ సి శ్రీనివాస్, పోర్టు, నేవీ, విమానాశ్రయ మత్స్యశాఖ విద్యుత్ శాఖ పోలీసు కల తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ డా. ఎన్. రమేష్ కుమార్

విశాఖపట్నంః మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ డా. ఎన్. రమేష్ కుమార్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం విజయవాడ నుండి మున్సిపల్ ఎన్నికలపై జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రోరల్స్ పెండింగ్‌లో లేకుండా త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. రాజకీయ పార్టీలతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల వివరాలు సిద్ధం చేయాలని తెలిపారు. రాష్ట్ర మున్సిపల్ మరియు పరిపాలన శాఖ సంచాలకులు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి మెటిరియల్ సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. కొన్ని జిల్లాల్లో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నియామక ప్రతిపాదనలు అందలేదన్నారు.

జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నిక లకు అంతా సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. జిల్లాలోని మున్సిపాలిటీల్లో మొత్తం 1820 పోలింగ్ స్టేషన్లు ఉన్నట్లు వివరించారు. పోలింగ్ స్టేషన్లు గూర్చి రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఫైనల్ పబ్లికేషన్ ఈ నెల 10వ తేదీన ఇవ్వనున్నట్లు తెలిపారు.

శాంతి భద్రతలకు సంబంధించి నగర పోలీసు కమిషనర్, జిల్లా ఎస్పీ లతో చర్చించారు.

ఈ సమావేశంనకు నగర పోలీసు కమిషనర్ రాజీవ్ కుమార్ మీనా, జిల్లా ఎస్పీ అట్టాడ బాపూజీ, జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి సృజన, అదనపు మున్సిపల్ కమిషనర్ తమీమ్ అన్సారియా, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సార్‌మెంటీ మాల్‌లో బార్బెక్యూ రెస్టారెంట్ ప్రారంభం



కాకినాడ : దేశ గొలుసు కట్టు ఆహార విక్రయశాల బార్బెక్యూ నేషన్ తన నూతన రెస్టారెంట్ శుక్రవారం కాకినాడ రూరల్ ఎస్సారెంటీ మాల్‌లో ప్రారంభమైంది.జబర్దస్త్ కామెడీషో నటులు అవినాష్,కార్తీక్ నూతన ఔట్లెట్‌ను ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే పేరెన్నికగన్న ఈ రెస్టారెంట్‌లో బఫే పద్దతిలో వివిధ రకాల శాఖాహార,మాంసాహార వంటకాలు సిద్ధంగా ఉంటాయన్నారు.అలాగే వివిధ రుచుల్లో కేకులు, పానీయాలు, స్వీట్స్, పండ్లు మొదలగు రుచులను ఆస్వాదించవచ్చునన్నారు. యాజ మాన్య ప్రతినిధి మన్సూర్ మెమెన్ మాట్లాడుతూ దేశంలో144వ ఔట్లెట్ కాకినాడఎస్ఆర్ ఎమ్‌టీమాల్‌లో ప్రారంభించడం ఆనందంగా ఉందనిఅన్నారు. రాష్ట్రంలో నెల్లూరు, విజయ వాడ, గుంటూరు, హైదరాబాద్ లలో తమకు ఔట్లెట్ లు ఉన్నాయన్నారు. ఒకేసారి94మందికి ఆతిధ్యం అందించేందుకు అవకాశం ఉందని అన్నారు.టేబుల్ గ్రిల్లింగ్ ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందన్నారు. ప్రతిరోజూ ఉదయం 12గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు, తిరిగి రాత్రి 7 గంటల నుంచి 11 గంటల వరకు భోజన సదుపాయాలు వుంటాయని, ఇద్దరికి రూ.1400.ధరగా ఉంటుందన్నారు. రెస్టారెంట్ ను సందర్శించి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రచార ప్రతినిధులుజగన్,ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం ఆధ్వర్యంలో

# విశాఖ ఆర్గానిక్ ప్రదర్శన ప్రారంభం



విశాఖ సిటీ : ఎంవీపీ రాజా గ్రౌండ్ లో శుక్రవారం గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం ఆధ్వర్యంలో విశాఖ ఆర్గానిక్ ప్రదర్శన ఘనంగా ప్రారంభింపబడింది. ఈ ఉత్సవాన్ని వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు, మాజీ పార్లిమెంట్ సభ్యుడు కంభంపాటి హారిబాబు ప్రారంభించారు. గో ఆధారిత పంటల ద్వారా బలీయమైన ఆహార ఉత్పత్తులు సాధ్యమౌతాయని అన్నారు. ప్రదర్శనలో అన్ని స్టాల్స్‌ను వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పించనులు తొలగింపుపై ప్రతి పక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు. ఇప్పటి వరకు అర్హులందరికీ పింఛన్లు అందజేసినట్లు తెలిపారు. ఎవరైనా మిగిలి ఉంటే అర్హులైన వారు ఐదు రోజుల్లో అప్పీల్ చేస్తే పింఛన్ వస్తుంది. భూసమీకరణ పేదల కోసమే జరుగుతోంది. భూసమీకరణ కు భూములు ఇచ్చిన వారికి వి ఎం ఆర్ డి ఏ న్యాయ బద్ధం అన్ని హక్కులతో స్థలం ఇస్తుందని ద్రోణంరాజు శ్రీనివాస రావు పేర్కొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com